# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 28, ఏప్రిల్ 2025 | 16 పేజీలు


## ఆంజనేయ స్వామిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్, ఎస్పీ



16లో..



2 లో..

# డిగ్రీ కాలేజీల్లో.. కొత్త కోర్సులు

- ఉపాధి అవకాశాలు కల్పించే కోర్సులు
- నిర్ణయం తీసుకున్న ఎస్సీ గురుకుల సొసైటీ
- బిఏ, బీకాంలో కొత్త కోర్సులు ప్రవేశపెట్టినందుకు చర్యలు
- 2025, 26 విద్యా సంవత్సరం నుండి అమలు
- బీసీ గురుకుల జూనియర్ కాలేజీల్లో ప్రవేశాల ప్రక్రియ ప్రారంభం
- మే 12 దరఖాస్తులకు తుది గడువు
- ప్రశ్నార్థకంగా మారిన ప్రైవేటు కాలేజీల మనుగడ

ప్రభాతవార్త, జగిత్యాల బ్యూరో : ఇంటర్మీడియట్ పూర్తికాగానే ఎక్కువ శాతం మంది విద్యార్థులు టెక్నికల్ కోర్సులపై ఆసక్తి చూపుతున్నారు. ఉపాధి అవకాశాలు కలుగుతాయని ఉద్దేశంతో టెక్నికల్ కోర్సుల్లో చేరేందుకు ప్రాధాన్యత ఇస్తున్నారు. డిగ్రీ కాలేజీల్లో జనరల్ కోర్సుల్లో చేరేందుకు అంతగా ఆసక్తి చూపటం లేదు. జనరల్ కోర్సుల్లో చేరితే ఉపాధి అవకాశాలు కలగడం లేదని ఉద్యోగాలు కూడా ప్రభుత్వ రంగంలో ఆశించిన స్థాయిలో పొందలేకపోతున్నామని ఆవేదనతో టెక్నికల్ కోర్సులపై ఆసక్తి చూపుతున్నారు. రాష్ట్రంలోని చాలాచోట్ల ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో విద్యార్థులు పెద్దగా చేరకపోవడంతో మూత వేసుకుంటున్నారు. విద్యార్థుల ఇష్టానికి తగ్గట్లుగా కోర్సులను ప్రవేశ పెట్టలేక ఉన్న కోర్సుల్లో విద్యార్థులు చేరకపోవడంతో ప్రైవేటు డిగ్రీ కళాశాలలు ఒక్కటొక్కటిగా మూత వేస్తు వస్తున్నారు. వాటి మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. యాజమాన్యము డిగ్రీ కళాశాలలను నిర్వహించలేక ఏమి చేయాలో అర్థం కాక చేతులు కట్టుకొని కూర్చోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో కూడా 202526 విద్యా సంవత్సరం నుండి కొత్త కోర్సులను ప్రవేశపెట్టి అమలు చేయాలని యోచిస్తున్నారు.

ప్రస్తుతము సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కాలేజీల్లో బిఎస్సి బీకాం బి జెడ్ సి కోర్సులు మాత్రమే ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా సొసైటీ పరిధిలో 30 గురుకుల డిగ్రీ కాలేజీలు ఉన్నాయి. . ప్రస్తుత ము అమలు చేస్తున్న కోర్సులకు ఆదరణ తగ్గుతున్న నేపథ్యంలో వచ్చే విద్యా సంవత్సరంలో కొత్త కోర్సులను ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలు చేసి విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ముందుకు సాగుతున్నారు. కోర్సు పూర్తి చేయగానే ఉద్యోగం వచ్చేలా కోర్సులు ప్రవేశపెట్టాలని కార్యచరణతో ముందుకు సాగుతున్నారు. బీకాం సి ఏ, సి ఎస్, ఫైనాన్స్ తో పాటు టూరిజం బిఏ ఆర్కియాలజీ కోర్సులను ప్రవేశ పెట్టేందుకు నిర్ణయించారు.

## అకాల వర్షంతో రైతన్నల్లో ఆందోళనలు



16లో..

ప్రభాతవార్త–ఎలిగేడు: ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు కోతలకు వచ్చే సమయంలో గాలి దుమారంతో అకాల వర్షం రావడంతో రైతన్నల్లో ఆందోళన మొదలైంది వరి కోతలు ఒకేసారి రావడంతో వరి కోత మిషన్లు దొరకడం లేదని రైతులు వాపోతున్నారు పంట చేతికి వచ్చే సమయంలో వాతావరణం మార్పు చెంది వర్షాలు రావడం వల్ల వరి పంట చేతికి వస్తదో రాదో అని రైతులు కంటిమీద కునుకు లేకుండా గడుపుతున్నారు.



2 లో..

## అంతమే అంతిమ పంతం

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త: మావోయిస్టు అంతమే అమిత్ షా పంతం.. సానుకూల చర్చలపై మావోయిస్టులు ఇప్పటికే మూడు దఫాలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రతిపాదనలు పంపారు.కనీసం నెలరోజులైనా కాల్పుల విరమణ పాటించాలని మావోయిస్టు దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి భూపేష్ చేసిన ప్రకటనపై చత్తీస్‌గఢ్ ప్ర ప్రభుత్వం మోనం ప్రకటించింది. ఇప్పటికే మావోయిస్టు స్వచ్ఛందంగా లొంగిపోవాలని లేదంటే ఏరివేత షూరు అంటు తమ సందేశాన్ని స్పష్టం చేసారు.

### చర్చలపై నో కామెంట్

శాంతి చర్చలపై చత్తీస్‌గఢ్ ప్రభుత్వం మోనం దాల్చింది.కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా మావోయిస్టులతో ఎటువంటి చర్చలు జరపడానికి సుముఖంగా లేకపోడటంతో కేంద్ర ప్రభుత్వ బలగాలు దూకుడును ప్రదర్శిస్తున్నాయి.ఇప్పటికే మావోయిస్టులకు పట్టున్న ప్రాంతాలలో..

- చర్చలపై నో కామెంట్
- కరిగుట్టల్లో మావోల పరేషాన్.
- గుహల్లో ఉక్కిరిబిక్కిరి
- గుహల్ని చేదిస్తున్న భద్రతా బలగాలు
- ఆరురోజుల తర్వాత భద్రతా బలగాల కీలకు అడుగు
- బంకర్ గుర్తింపు
- భద్రతా బలగాల రాకను గుర్తించి అక్కడ ఉడాయింపు
- కొనసాగుతున్న సెర్చ్ ఆపరేషన్..

# డిగ్రీ కాలేజీల్లో కొత్త కోర్సులు

**మొదటి పేజి తరువాయి..**

అంతేకాకుండా ఫుడ్ సైన్స్ ,న్యూట్రీషియన్, ఫిజియోథెరపీ, ఆక్యుపేషనల్ తెరఫీ, నర్సింగ్ కోర్సులను ప్రవేశపెడితే పూర్తికాగానే విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కలుగుతాయని సొసైటీ అధికారులు నిర్ణయించి కార్యాచరణతో ముందుకు సాగుతున్నారు. బీకాంలో మూడు కొత్త కోర్సులు ప్రవేశపెట్టెందుకు చర్యలు తీసుకుంటున్నారు. కొత్త కోర్సులకు డిమాండ్ పెరుగుతుండడంతో అందుకు అనుగుణంగా సొసైటీ అధికారులు అమలు చేసేందుకు కృషి చేస్తున్నారు. సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలు పేద విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతున్నాయి. ప్రభుత్వమే సౌకర్యాలు అన్ని కల్పిస్తుండడంతో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారు. నాణ్యమైన విద్యాబోధన చేస్తున్నారు. విద్యార్థులు కూడా అనుకున్న లక్ష్యాలను సాధిస్తున్నారు. ఉన్నత స్థాయికి చేరుకుంటున్నారు. ఫలితంగా గురుకుల పాఠశాలలకు విద్యార్థులు, తల్లిదండ్రుల నుండి మంచి ఆదరణ లభిస్తుంది. క్రమశిక్షణతో కూడిన విద్యా బోధనతో పాటు సౌకర్యాలను కూడా సక్రమంగా కల్పిస్తుండడంతో విద్యార్థులు చేరేందుకు ముందుకు వస్తున్నారు. ఈ క్రమంలోనే ఎస్సీ గురుకుల డిగ్రీ కళాశాలలను మరింత బలోపేతం చేసేందుకు ఎక్కువ మంది విద్యార్థులు చేరేందుకు కొత్త కోర్సులను ప్రవేశపెట్టినందుకు నిర్ణయించారు. ఈ కోర్సులు విద్యార్థులకు ఎంతగానో తోడ్పడతాయని సొసైటీ అధికారులు అంటున్నారు. ఇది ఇలా ఉండగా బిసి గురుకుల జూనియర్ కాలేజీల్లో 202526 విద్యా సంవత్సరంలో ప్రథమ సంవత్సరంలో చేరేందుకు అధికారులు నోటిఫికేషన్ జారీ చేశారు. పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలి. ఈనెల 22న దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైంది. మే 12 వరకు దరఖాస్తులు చేసుకునేందుకు తుదిగడువు. పదవ తరగతిలో విద్యార్థులు పొందిన మార్కుల ఆధారంగా ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో సీట్ల కేటాయింపు చేస్తారు. బీసీ గురుకుల జూనియర్ కాలేజీల్లో పలు కోర్సులను అమలు చేస్తున్నారు. ఎంపీసీ, బైపిసి, సీఈసీ, హెచ్ఈసి, ఎం ఇ సి, అగ్రికల్చర్ క్రాప్ ప్రొడక్షన్, కంప్యూటర్ గ్రాఫిక్స్, యానిమేషన్, ప్రీ స్కూల్ టీచర్ ట్రైనింగ్, కమర్షియల్ గార్మెంట్ టెక్నాలజీ, మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్, ఫిజియోథెరపీ కోర్సులు జూనియర్ కాలేజీల్లో అమలు చేస్తున్నారు. రాష్ట్రంలో బీసీ సంక్షేమ శాఖ పరిధిలో 130 జూనియర్ కాలేజీలు ఉన్నాయి. బీసీ గురుకుల సొసైటీ కి సంబంధించిన వెబ్సైట్లో పూర్తి వివరాలు ఉంటాయని సంబంధిత శాఖ అధికారులు పేర్కొన్నారు. బీసీ గురుకుల పాఠశాలల్లో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ప్రత్యేకంగా దరఖాస్తులు చేసుకోవాల్సిన అవసరం లేదు. వారు పదవ తరగతి పూర్తి చేసిన గురుకుల పాఠశాల, కాలేజీలో ప్రిన్సిపాల్ కు దరఖాస్తులు చేసుకుంటే సరిపోతుంది. అక్కడ చదువుకున్న విద్యార్థులకు మొదట ప్రాధాన్యత ఇస్తారు. బిసి గురుకులాల్లో కూడా ఉపాధి కోర్సులను ప్రవేశపెట్టి జూనియర్ కాలేజీల స్థాయిలోనే అమలు చేస్తున్నారు. కోర్సులు సత్ఫలితాలను ఇస్తున్నాయి. చేరేందుకు విద్యార్థులు కూడా ఆసక్తి చూపుతున్నారు. ఎస్సీ, బీసీ, మైనార్టీ, ట్రైబల్ వెల్ఫేర్ శాఖల ఆధ్వర్యంలో జూనియర్, డిగ్రీ కాలేజీలు నిర్వహిస్తుండడంతో ప్రైవేటు కాలేజీల్లో చేరేందుకు పేద విద్యార్థులు ముందుకు రావడం లేదు. మూతపడే స్థితికి చేరుకుంటున్నాయి. సౌకర్యాలన్నీ ప్రభుత్వమే సంక్షేమ శాఖల డిగ్రీ కళాశాలల విద్యార్థులకు కల్పిస్తుండటంతో ప్రైవేటు కాలేజీల్లో చేరెందుకు విద్యార్థులు అంతగా ఆసక్తి చూపటం లేదు. సంక్షేమ శాఖల అధికారులు జూనియర్, డిగ్రీ కాలేజీలను మరింత బలోపేతం చేసేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారు.

# అంతమే అంతిమ పంతం



**మొదటి పేజి తరువాయి..**

ఎఫ్ ఓ బి ( ఫార్వర్డ్ ఆపరేటింగ్ బేస్ ) నిర్మాణాలను చురుగ్గా చేపట్టడంతోపాడు సెర్చ్ ఆపరేషన్ ను ఉధృతం చేసింది. దండకారణ్యంతోపాటు నేషనల్ పార్క్ ప్రాంతాలను చుట్టముట్టి భారీ ఆపరేషన్ లు చేపడ్డటంతో అక్కడ మావోల మనుగడ కష్టతరం కావడంతో నెల రోజుల క్రితమే కర్రిగట్టలకు మాకాం మార్చారు. కర్రి గుట్టల్లో మావోల పెద్ద సంఖ్యలో ఉన్నారన్న కేంద్ర నిఘా వర్గాల సమాచారం ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టి జల్లెడ పడుతున్నాయి భద్రతా బలగాలు నేటి వారంరోజులు గా సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతుంది. హెలికాప్టర్ల ద్వారా బిజిల్ రాకెట్ లాంఛర్లను వదులుతూ వారిని చెల్లాచెదురు చేస్తున్నారు. రోజుకు రెండు నుండి మూడు హెలీకాప్టర్లను ఉపయోగిస్తుడంతోపాటు మారోవైపు డ్రోన్ల ద్వారా మావోల కదలికలను పసిగట్టి ఆదిశగా ఆపరేషన్ చేపడుతున్నారు. ఈ క్రమంలో ముగ్గరు మావోయిస్టులు మృతిచెందారని బస్తర్ రేంజి ఐజి సుందర్ రాజ్ వెల్లడించిన విషయం తెలిసిందే..

**కరిగుట్టల్లో మావోల పరేషాన్**

కర్రిగట్టల్లో వారంరోజులుగా జరుగుతున్న సెర్చ్ ఆపరేషన్ తో మావోల పరేషాన్ లో పడ్డారు. పగలు రాత్రి అనే తేడా లేకుండా జరుగుతున్న కూబింగ్ తో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ముందుగానే ఓ పథకం ప్రకారం అక్కడి గుహల్లో తలదాచుకొని తమకు కావాల్సిన నిత్యవసర వస్తువులను సమకుర్చుకున్న వాటిని వినియోగించుకునేందుకు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు తెలుస్తుంది. 44 డిగ్రీల ఉష్ణోగ్రతలో ( బ్లాక్ హిల్స్ ) నల్లని బండరాయి గల గుట్టల్లో దిన దిన గండంగా కాలం వెళ్లదీస్తున్నారు. ఆహార పదార్థాలు వండుకుంటే భద్రతా బలగాల పసిగడతాయని వండుకు తినలేని పరిస్థితి కనీసం గ్రామస్తుల ద్వారా ఆహారం తెప్పించు కుందామన్నా భద్రతా బలగాలు వారిని ఇళ్లకే పరిమితం చేసారు. సెర్చ్ ఆపరేషన్ కొనసాగినన్ని రోజులు గ్రామస్తులు ఎవరూ అడవిలోకి వెళ్లవద్దని హుకు. జారీచెయ్యడంతో వారి పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. బీమారం పాడు చిన ఉట్లపల్లి పెద ఉట్లపల్లి కాస్తూర్ పాడు మజ్జురు కొత్తపల్లి పూజారికాంకేర్ ప్రజల ఇబ్బందులు వర్ణణాతితంగా ఉన్నాయి. వారంరోజులుగా ఆకాశంలో హెలికాప్టర్ సౌండ్ అడవిలో భద్రతా బలగాల బూట్ల చప్పుళ్లు తప్ప తమకేమి తెలియడంలేదని బాహ్య ప్రపంచంతో సంబందాలు తెగిపొయాయని పాత్రికేయులకు తమ గోడు వెళ్లబోసుకున్నారు.

**గుహల్ని చేదిస్తున్న భద్రతా బలగాలు**

కర్రిగుట్టలను తమ భద్రతా వలయంలోకి తీసుకున్న బలగాలు సెర్చ్ ఆపరేషన్ పెద్ద సవాల్ గా మారింది నిప్పులు చిమ్మె ఎండలో సుమారు ఎనిమిది వందల అడుగుల దూరం నిటారుగా ఉన్న గుట్టలకు ఎక్కడం జవాన్లకు పెను భారంగా మారింది. ఐదురోజుల పాటు సెర్చ్ ఆపరేషన్ చేపట్టిన భద్రతా బలగాలలో 50 మందికి పైగా జవాన్లకు ఎండవేడిమికి వడదెబ్బ తగిలి కుప్పకూలినట్లు తెలిసింది. వీరి హెలికాప్టర్ ద్వారా బీజాపూర్ హాస్పటల్ తరలించి వైద్య చికిత్సలు అందించినట్లు సమాచారం మరికొంత మంది అంబులెన్స్ భద్రాచలం ఏరియా వైద్యశాలకు తరలించి చికిత్సలు అందించినట్లు తెలిసింది. మావోలు అమర్చిన బాంబు స్క్వాడ్ డాగ్ స్క్వాడ్ బృందాల ద్వారా మందుపాతరలను గుర్తించి వెలికితీస్తూ మందుకు సాగుతున్నారు. ఈ క్రమంలో శనివారం రాత్రి మావోల దాగిఉన్న భారీ గుహను గుర్తించాయి. అయితే భద్రతా బలగాల రాకను గమనించిన మావోలు అక్కడ నుండి మకాం మార్చినట్లు పొలీస్ అధికారులు వెల్లడించారు. కర్రిగుట్టల్లో ఎటువంటి గుహలు చాలా ఉన్నాయని అక్కడ గతంలో నివాసం ఉన్న ఆదివాసీలు ప్రభాతవార్తకు తెలిపారు.

**కూబింగ్ నిరంతర పక్రియ..**

కర్రిగుట్టల్లో మావోల జాడ కనిపెట్టి వారిపై పైచేయి సాదించే వరకు కూబింగ్ నిరంతరం కొనసాగుతుందని పొలీస్ ఉన్నతాధికారులు వెళ్లడించినట్లు విశ్వసనీయ సమాచారం.





### రాజ్యాంగాన్ని రక్షించేది..

# కాంగ్రెస్ ప్రభుత్వమే..

### ఉగ్రదాడిలో అసువులు బాసిన వారికి నివాళులు..

### ఏఐసిసి సెక్రటరీ విశ్వనాథన్




**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

భారతదేశంలో మతాన్ని అడ్డుపెట్టుకుని, గత 10 సంవత్సరాలుగా దేశంలో భారతీయ జనతా పార్టీ (బిజెపి) ప్రభుత్వం రాజ్యాంగాన్ని అవహేళన చేస్తూ, రాజ్యాంగ విలువలను కాలరాస్తుందని, ఒక్క అడుగుతో మొదలుకుని, లక్షల మందితో జై బాపు.. జై భీం.. జై సంవిదాన్.. కార్యక్రమం విజయవంతంగా వాడ వాడలా, గ్రామాగ్రామాన కొనసాగుతుందని ఏఐసిసి సెక్రటరీ విశ్వనాథన్, మానకొండూర్ ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ కాంగ్రెస్ అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారయణలు అన్నారు. ఆదివారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలంలోని కనుకులగిద్ది గ్రామంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ ఆధ్వర్యంలో రాష్ట్రీయ రాజ్యాంగ పరిరక్షణ పేరుతో భారీ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా తరలివచ్చిన ప్రజలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ బిజెపి అవలంబిసున్న రాజ్యాంగ వ్యతిరేక విధానాల వల్ల దేశ ప్రజాస్వామ్యానికి ప్రమాదం వాటిల్లుతుందని, కాంగ్రెస్ పార్టీ మాత్రమే దేశాన్ని అన్ని రాష్ట్రాల కంటే తెలంగాణలో జై బాపు.. జై భీం.. జై సంవిదాన్.. కార్యక్రమం విజయవంతంగా ముందుకు సాగడంలో హుజురాబాద్ నియోజకవర్గం ముందు వరుసలో ఉందన్నారు. ఈ కార్యక్రమాన్ని భారీ సంఖ్యలో ప్రజలతో నిర్వహించిన ప్రణవ్‌ను అభినందించారు. దేశానికి రాజ్యాంగం ఆ దేశ ప్రజాస్వామ్యానికి పునాది లాంటిదని, అలాంటి పవిత్రమైన రాజ్యాంగాన్ని బిజెపి ప్రభుత్వం అడుగడుగున అవమాన పరుస్తూ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారని, వెంటనే కేంద్ర హోంమంత్రి అమిత్‌షా భారతజాతికి క్షమాపణలు చెప్పి, తన పదవికి రాజీనామా చేయాలని ప్రణవ్ డిమాండ్ చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఎస్సి రిజర్వేషన్ తీర్మాణం చేసినట్లు బిజెపి పాలిస్తున్న రాష్ట్రాలలో ఎస్సిల రిజర్వేషన్ చేయాలని ప్రణవ్ డిమాండ్ చేసారు. అనంతరం రాజ్యాంగ పరిరక్షణకు తామంత కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేసారు. పాహల్గం ప్రాంతంలో జరిగిన ఉగ్రదాడిలో మృతి చెందిన వారికి సంతాపం తెలిపి, కొవత్తులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏఐసిసి సెక్రటరీ విశ్వనాధన్‌ను సీనియర్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేష్, కూడా చైర్మన్, హుజురాబాద్ రాజ్యాంగ పరిరక్షణ ఇంచార్జి రుద్ర సంతోష్, కరీంనగర్ డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభాకర్, ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు శ్రావణ్ నాయక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేశిని కోటి, బొంగోని వీరన్న, పాతకాల అనిల్, మండల, గ్రామ శాఖ అధ్యక్షులు, మార్కెట్ చైర్మన్‌లు, ఇల్లందకుంట ఆలయ చైర్మన్ రామారావులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## రఘును సన్మానించిన ప్రముఖులు..

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**



హిచల్ ప్రదేశ్‌లోని ధర్మాశాలలో జరిగిన జాతీయ మాస్టర్స్ గేమ్స్, అథ్లెటిక్స్ పోటీలను హైమర్‌త్రో 35+ విభాగంలో అత్యంత ప్రతిభను కనబర్చి కాంస్య పథకాన్ని గెలుపొంది, అంతర్జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన రఘును కరీంనగర్ జిల్లా చెల్పూర్ గ్రామస్తులు ఏర్పాటు చేసిన అభినందన సభకు మాజీ ఎస్సి కార్పోరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హజరై రఘును ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రఘు నిరుపేద కుటుంబంలో పుట్టి, ఉన్నత చదువులు అభ్యసించి, ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఎంపికై జీనం కొనసాగిస్తున్న తరుణంలో ఇటీవల మాస్టర్ గేమ్స్ అథ్లెటిక్స్ పోటీలలో జాతీయస్థాయిలో అత్యంత ప్రతిభను కనబర్చి పథకం సాధించడం చెల్పూర్ గ్రామానికే కాకుండా ఈ రాష్ట్రానికి గర్వకారణమనానరు. సింగాపూర్‌లో జరిగే అంతర్జాతీయ పోటీలలో పాల్గొని పథకాలు సాదించి, ఉన్న భూమికి, ఉన్న దేశానికి గర్వకారణాన్ని తీసుకురావాలని ఆకాంక్షించారు. నేటి సమాజంలో యువకులందరూ మందుకు, మత్తు పానీయాలకు డ్రగ్స్‌కు, గంజాయికి అలవాటు పడుతున్న తరుణంలో రఘు క్రీడల్లో పథకాలు సాధించడం గర్వకారణమన్నారు. నేటి యువతను రఘును ఆదర్శంగా తీసుకోవాలన్నారు. యువకులు వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోకుండా తల్లిదండ్రుల కలలు కన్న కళలను సహాకారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జయభారతి విద్యాసంస్థల చైర్మన్ ప్రతాపరెడ్డి, క్రీడకారులు ప్రభాకర్, వంతడుపుల బాబు, జైపాల్ రెడ్డి, నేతలు వేల్పుల రత్నం, జకరీయా, సాయిబాబా, పంజాల కృష్ణమూర్తి, కొడిగూటి ప్రవీణ్, సదానందం, సంపత్, ప్రభాకర్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## రేపు పెద్దపల్లి బంద్‌కు పిలుపు

### -ఛాంబర్ ఆఫ్ కామర్స్ నాయకులు

పెద్దపల్లి, ప్రభాతవార్త:





ఈనెల 22న కాశ్మీర్ అనంతనాగ్ జిల్లా పహల్గాంలో యాత్రికులపై పాకిస్తాన్ ఉగ్రవాదుల దాడి చేసి 28 మందిని హతమార్చడాన్ని నిరసిస్తూ రేపు పెద్దపల్లి బంద్‌కు ఛాంబర్ ఆఫ్ కామర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కమల్ కిషోర్ శారద, సయ్యద్ మస్రత్, కోశాధికారి కొమురవెల్లి జయప్రకాష్ పిలుపునిచ్చారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అమాయక్కులైన యాత్రికులపై దాడి చేసి చంపడాన్ని వారు తీవ్రంగా ఖండిరచారు. పట్టణంలోని వ్యాపారస్తులు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొనాలని కోరారు. లారీ అసోసియేషన్, ఆటో యూనియన్, కూరగాయల మార్కెట్, ఆటోలు, వ్యాన్ అసోసియేషన్, ఇతర ఇండస్ట్రీ సంస్థలు బంద్‌కు మద్దతు ప్రకటించారని తెలిపారు. మంగళవారం సాయంత్రం 5 గంటల వరకు బందు పాటించాలని తెలిపారు. సమావేశంలో మాదూరి వినోద్ కుమార్, దేవరకొండ రాజు, వనపర్తి శ్రీనివాస్, కొత్తపల్లి సత్యనారాయణ, తాహెర్ ఖాన్, లక్ష్మీ ్మనారాయణ, అఖిల్,ఖరీం, యూసుఫ్, తదితరులు పాల్గొన్నారు.

## రాయపర్తి మండలంలో కారు పార్టీ ఖాళీ

### రజతోత్సవ సభ రోజే కారుకు రామ్ రామ్ చెప్పిన కిష్టాపురం గ్రామస్తులు

*రాయపర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 27*

కారు దిగి కాంగ్రెస్ గూటికి చేరుతున్న నాయకులు నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, పార్టీ బలోపేతం కోసం నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి అడుగులు నేడు తొర్రూర్ ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంలో రాయపర్తి మండలం,కృష్ణపురం గ్రామానికి చెందిన,నేతాజీ యూత్ అసోసియేషన్ సభ్యులు,పలువురు తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమాల పట్ల ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకీ చేరుతున్న వారిని పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన గౌరవ పాలకుర్తి నియోజకవర్గ నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు. బీఆర్ఎస్ పార్టీని వేడి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఖి“గిర్క అశోక్, కెమ్మడి రమేష్, కొట్టం సంపత్,కొట్టం రామ్ రెడ్డి,గిరుకత్తుల హరీష్, కెమ్మిడి అరవింద్,జంపాల యాకయ్య, గుజ్జ మహేష్,చెవురబోయిన రాజు,ఎర్ర వెంకన్న“ఖి లు ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి,మరియు కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమల పట్ల ఆకర్షితులమై నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి గారి ఆధ్వర్యంలో పార్టీలో చేరిన్నట్టు తెలిపారు.ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమల పట్ల ఆకర్షితులై ప్రజలు ఈ రోజు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు, నియోజకవర్గ అభివృద్ధి లక్ష ్యంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి గారు పనిచేస్తున్నారని,రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అందరం కలిసికట్టుగా పనిచేసి నియోజకవర్గంలోని అన్ని స్థానాలనూ కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేస్తుందని అన్నారు,కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన స్వల్పకాలంలోనే అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రారంభించిందని,నాయకులు అందరూ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమలను ప్రజలకు వివరించాలని కోరారు. ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారి వెంట ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు,మండల అధ్యక్షులు,మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

### ఈదర గాలులకు

## నేలరాలిన మామిడికాయలు

### - ఆవేదనలో మామిడి రైతులు

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి మండలంలో శనివారం రాత్రి వేచిన ఈదర గాలులకు మామిడికాయలు నేలరాలడంతో మామిడి రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.శనివారం అర్ధరాత్రి గాలి తీవ్రంగా వీచడంతో కాయలు రాలిపోవడంతో మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయారు. ప్రస్తుతం పంట దిగుబడి తక్కువగా ఉండగా , పంట చేతికి వచ్చే సమయంలో మామిడి కాయలు రాలిపోవడంతో పెట్టిన పెట్టుబడి సైతం నష్టపోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి మామిడి రైతులను ఆదుకోవాలని వారి కోరారు.

## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ

### -అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ సూర్య ధన్వాంతరి దేవాలయంలో అమావాస్య సంద ొర్భంగా ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అమావాస్య తిథిని ఆ తిథి ని అమా భాను యోగం అని పిలుస్తారు. జాతక చక్రం లోని రవి గ్రహ దోష నివారణ పూజలు చేసుకోవడానికి ఆదివారం అత్యంత అనుకూలం. రోజున ఎవరయితే సూర్యునికి 3 దోసిట్లా నీరు చూపించి అర్షం ఇస్తారో వారికి సూర్య భగవానుడు సంపూర్ణ ఆరోగ్యం తేజస్సు, యశస్సు, విద్య, బుద్ధి ప్రకాశత్వం ప్రసాదించును. అమా భాను యోగం ఆదివారం నాడు అమావాస్య తిథి ఉన్నట్లయితే చాలా దివ్యమైన రోజు. ఆదివారం సూర్యునికి సంబంధించిన పర్వదినం. నిన్న గొప్ప యోగవంతమైనదిగా భావిస్తారు. నిన్న చేసే స్నానం, దానం, జపం, హోమం లక్ష రెట్ల ఫలితం ఇస్తుందని శాస్త్రాలు చెబుతున్నాయి. నిన్న గోధుమ రవ్వ పంచదార కలిపిన ప్రసాదం నివేదన చేసిన ద్వాదశ అధిత్యులుని పూజించిన పలితం కలుగును.నవగ్రహాలకు అధిపతి సూర్యభగవానుడు. ఆయన అనుగ్రహం ఉంటే ఎవరికైనా అసాధ్యమైనది అంటూ ఏదీ ఉండదు. సుర్యారాధనతో విద్యా, వ్యాపారాభివృద్ధి జరుగుతుంది. నిరుద్యోగులకు ఉద్యోగం లభిస్తుంది. అవివాహితులకు వివాహమవుతుంది. సంతానం కలుగుతుంది. మనఃశ్శాంతి లభిస్తుంది.ఆమిషం మధుపానం చ యః కరోతి రవేర్దినేసప్త జన్మ భవేద్రోగీ జన్మ కర్మ దరిద్రతాస్త్రీ తైల మధు మాంసాని హస్త్యజేత్తు రవేర్ధినేన వ్యాధి శోక దారిద్రం సూర్య లోకం స గచ్ఛతి..యింతంటి పర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగవానుకి, ప్రత్యేక పూజల అనంతరం, ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది.యిట్టి కార్యక్రమములోఫౌండర్ ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, ఆర్గనైజింగ్ సెక్రేటరి వొడ్నాల శ్రీనివాస్, ధర్మకర్త భారతాల రాజసాగ శ్రీధర్, కోట రమేష్, నాగేశ్వర్, సత్యనారయణ. మల్లారెడ్డి, వెంకటేశ్వర రావు, శ్రీనివాస్. భక్తులు పాల్గొన్నారు

## మండల కేంద్రంలో బిఆర్ఎస్ జెండా ఆవిష్కరణ

*చెన్నారావుపేట, ఏప్రిల్ 27, ప్రభాతవార్త*

మండల కేంద్రం చెన్నారావుపేటలో ఆదివారం బిఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు. బిఆర్ఎస్ రజతోత్సవ మహాసభ వేడుక సందర్భంగా గ్రామ పార్టీ అధ్యక్షుడు సాంబయ్య ఏర్పాటు చేసిన జెండాను మాజీ మండల పార్టీ అధ్యక్షులు బాల్నె వెంకన్న ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు ఎండి.రఫి, తూటి శ్రీనివాస్, ఎం.ఎ.గఫర్, విజయరామరాజు, నరేందర్, మల్లయ్య, సాంబయ్య, రమేష్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

## దొంగల బీభత్సం...నాగం పేటలో పది ఇళ్లలో చోరీ

### -విలువైన వస్తువులు అపహరణ

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం నాగంపేట గ్రామంలో శనివారం రాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. గ్రామానికి చెందిన 10 ఇండ్లలో చోరీ జరిగింది. గ్రామంలోని గురుకలక్షి ్మ ఇంట్లో లాప్టాప్, మంగలి కొత్తూరి అంజయ్య ఇంటిలో రెండు తులాల బంగారం, 30 తులాల వెండి గుర్తుతెలియని వ్యక్తులు దోచుకెళ్లారు. అదేవిధంగా చెప్యాల శేఖర్, చెప్యాల రాజయ్య, చెప్యాల శంకర్, మంగలి జ్యోతి, దేవవ్వ ఇంటితోపాటు మరో మూడు ఇండ్లలో దొంగతనం జరిగింది. తాళాలు వేసిన ఇండ్లలో గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి ఇంటిలోని విలువైన వస్తువులు దోచుకెళ్లినట్లు తెలిసింది. విషయం తెలిసిన వెంటనే స్థానిక ఎస్సై ప్రేమానందం పోలీస్ సిబ్బందితో వెళ్లి దొంగతనం జరిగిన ఇండ్లను తనిఖీ చేశారు. ఫింగర్ ప్రింట్ ఆధారంగా దొంగతనం జరిగిన ఇళ్లను పరిశీలించారు. ఒకే రోజు రాత్రి 10 ఇళ్లలో దొంగతనం జరగడం గ్రామానికి చెందిన ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

## ప్రమాదవశాత్తు వరి కోత హార్వెస్టర్ మిషన్ దగ్ధం

భీమారం, ప్రభాతవార్త :



భీమారం మండలంలోని మన్నెగూడెంలో ప్రమాదవశాత్తు వరి కోత హార్వెస్టర్ మిషన్ దగ్ధం అయ్యింది. మన్నెగూడెం పెడిమల్ల గంగాధర్ చెందిన వరికోత మిషన్ ఆదివారం రోజు మధ్యాహ్నం మన్నెగూడెం శివారు పొలంలో వరి కోస్తుండగా ఎండ వేడిమి కి హార్వెస్టర్ ఇంజన్లో ఒక్కసారిగా మంటలు చేలరేగడంతో వెంటనే అప్రమత్తమైన డ్రైవర్ కిదకు దిగి ఫైర్ స్టేషన్ కి ఫోన్ చేయడంతో ఫైర్ ఇంజన్ వచ్చి మంటలు ఆర్పి వేశారు. ఈ సందర్భంగా బాధితుడు గంగాధర్ మాట్లాడుతూ పన్నెండు లక్షల వరకు నష్టం జరిగిందని అన్నారు.

## ఎన్ ఎఫ్ హెచ్ డి ఫౌండేషన్ ఉచిత వేసవి శిక్షణ శిబిరం

*ఇనుగుర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 27*

నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వేసవి శిక్షణా శిబిరాన్ని మండలంలోని చీన్య తండా గ్రామంలోని ప్రైమరీ స్కూల్లో ప్రోగ్రాం కోఆర్డినేటర్లు అసిస్టెంట్ మేనేజర్ జయకృష్ణ శాస్త్రవేత్త మోహన్, జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రవీందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వేసవి శిక్షణ శిబిరం విద్యార్థుల భవిష్యత్తును వెలికి తీర్చే స్ఫూర్తి దాయకమైన అవకాశం అని ఈ అవకాశాన్ని విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామ ప్రజలు వినియోగించుకోవాలని ఈ శిబిరంలో ఐఐటి ఎన్ఐటి వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థల మాజీ విద్యార్థులు మరియు నిపుణులు విద్యార్థులకు మార్గదర్శనం అందిస్తారని విద్యార్థులకు లైబ్రరీ కోసం 500 కు పైగా వస్తువులు ఇంగ్లీష్ డిక్షనరీ,గ్రామర్ పుస్తకాలు, స్వామి వివేకానంద గ్రంధాలు, నోట్ బుక్స్, కంప్యూటర్లు ఉచితంగా పంపిణీ చేశారు బ్యాంక్ మేనేజర్ భాస్కర్,మాజీ సర్పంచ్ అరుణ హరిచంద్, దేశ, రాంజీ, విద్యార్థులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# కరెంట్ అంటే గుర్తుకు వచ్చే కాంగ్రెస్ పార్టీ

**స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసి పోటీ చేద్దాం ..**
**చొక్కా రంగులు వేరైనా రక్తం ఒకటే ..**
**డమ డప్పుల మోతల మధ్యన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి రాక**
**ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అభినందన సభ**





**మునుగోడు ఏప్రిల్ 27 ప్రభాతవార్త** మండల కేంద్రంలోనీ పిఆర్ఆర్ గార్డెన్లో శాసన సభ్యుల కోటాలో ఎన్నికైన సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అభినందన సభకు ముఖ్యఅతిథిగా డమడమ డప్పుల మోతల మధ్యన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి హాజరైఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం సన్మానించారు. ఈ సందర్భంగాకోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూమొదట ఎమ్మెల్సీ గా ఎన్నికైన నెల్లికంటి సత్యం అభినందనలు తెలిపారు.కొత్తగూడెం మునుగోడు రెండు టికెట్లు సిపిఐ కి కేటాయించాలని ఆరోజు నిర్ణయం జరిగిందని అన్నారు.నన్ను సిపిఐ వాళ్ళు గెలిపించారు ఇచ్చిన మాట కోసం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ ఇచ్చింది అన్నారు. కాంగ్రెస్, సిపిఐ ఏకమైతే వేరే పార్టీనే డిపాజిట్ దక్కదన్నారు. గతంలో టిఆర్ఎస్ రిజర్వాయర్లు కట్టింది గాని నీరు ఎక్కడి నుండి తీసుకురావాలో చెప్పలేదు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎదుల్ల రిజర్వాయర్ నుండి శివన్న గూడెం వరకు నీరు వచ్చేలా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని చెప్పారు.మునుగోడు నియోజకవర్గం లో ప్రతి ఎకరాకు సాగునీరు అందించే బాధ్యత నాతో పాటు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పైన ఉంద అని అన్నారు.

**సిపిఐ జాతీయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి కామెంట్స్....**జాతీయ కాంగ్రెస్ పార్టీ రెండు వాగ్దానాలు ఇచ్చింది.ఒకటి రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవి , సిపిఐ పార్టీకి ఎమ్మెల్సీ పదవి ఇస్తామని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకత్వంరాజగోపాల్ రెడ్డి నామినేషన్ రోజే మునుగోడుకు ఎమ్మెల్సీ అని ప్రకటించడం జరిగిందని తెలిపారు.రాజగోపాల్ రెడ్డి చొరవతో జాతీయ నాయకత్వాన్ని అంగీకరింపజేసి మునుగోడు నియోజకవర్గానికి ఎమ్మెల్సీ తీసుకొచ్చారు.రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి హామీ కూడా పూర్తవుతుందని పూర్తి విశ్వాసంతో ఉన్నామన్నారు.రాజగోపాల్ రెడ్డి వ్యక్తిత్వం చాలా గొప్పదని నియోజకవర్గ సమస్యల పరిష్కారం కోసం కలిసి పని చేద్దాం అన్నారు.

**ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం గారి కామెంట్స్....** రాజగోపాల్ రెడ్డి సహకారంతో కాంగ్రెస్ పార్టీ శాసన మండలి సభ్యునిగా నాకు అవకాశం ఇచ్చింది అనిరాజ్ గోపాల్ రెడ్డి చాలా మనోధైర్యం ఇచ్చారని కచ్చితంగా సత్యానికి ఎమ్మెల్సీ రావాలి అని కొట్లాడారు.రాజగోపాల్ రెడ్డి కల్మషం లేకుండా మద్దతిచారు అందుకు ఆయనకు అభినందనలు తెలిపారు.రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవి వస్తే మనకు ఇంకా ధైర్యం వస్తుందనీ అన్నారు.రాజగోపాల్ రెడ్డి గారికి కాంగ్రెస్ పార్టీకి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల రాష్ట్ర నాయకులు, సిపిఐ పార్టీ రాష్ట్ర,జిల్లా మండల నాయకులు, అనుబంధం సంఘాలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి విద్యా కుసుమం..

**వృత్తి విద్య కోర్సులో రాష్ట్రస్థాయి ర్యాంకు**



**మునుగోడు ఏప్రిల్ 27 ప్రభాత వార్త** మునుగోడు మండల కేంద్రానికి చెందిన పేదింటి విద్యా కుసుమం దుబ్బ సాయి శ్రీ వర్షిత్ మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల కళాశాలలో వృత్తి విద్య కోర్సు ను పూర్తిచేసి 991/1000 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో నిలిచారు.ఈ నెల 26వ తారీఖు శనివారం రోజున హైదరాబాదు తెలంగాణ టూరిజం ప్లాజా లో ఏర్పాటు చేసిన వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ హైదరాబాద్ వారు ఇంటర్మీడియట్ ప్రతిభ పురస్కారాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా విద్యార్థిని,విద్యార్థులకు ప్రతిభ పురస్కారంతో పాటు పదివేల రూపాయల నగదు చెక్కులను అందజేశారు.సుమారు 200 మంది విద్యార్థిని విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించినందుకు ఆయన ప్రతి ఒక్కరికి శుభాభినందనలు తెలిపారు.విద్యార్థి దశ నుండే చదువు మీద ఆసక్తి ఉంటే ఎన్నో ఉన్నతమైన పదవులను ఛేదించవచ్చని అత్యున్నతమైన పదవులు కూడా సాధించవచ్చని విద్యార్థులకు సూచన చేశారు. ప్రస్తుత 202425 విద్యా సంవత్సరం 84 శాతం పై చిలుకు బీసీ వెల్ఫేర్ గురుకుల పాఠశాల మరియు కళాశాలలో విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించారని ఈ ప్రతిభకు కారణం ఉపాధ్యాయులేనని వారిని పొగడారు.ఈ కార్యక్రమంలో సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శ్రీధర్, టూరిజం శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ స్మిత సబర్వాల్ ఐఏఎస్,బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బాలా మాయాదేవి ఐఏఎస్,బీసీ గురుకులాల సెక్రటరీ సైదులు,మహాత్మ జ్యోతిబాపూలే కళాశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిభిరానికి విశేష స్పందన



**చండూరు,27ఏప్రిల్,ప్రభాతవార్త:** చండూరు మున్సిపాలిటీ కేంద్రంలో గల గాంధీజీ ఇంగ్లీష్మీడియం స్కూల్ నందు ఆదివారం శ్రీ శ్రీనివాస హాస్పిటల్స్, హైద్రాబాద్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో గాంధీజీ విద్యాసంస్థల సహకారంతో నిర్వహించిన మెగా వైద్యశిభిరంలో 400మంది ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి,ఉచితంగా మందులను అందించారు.ఈ వైద్య శిభిరంలో నొప్పులు, ఎముకల జాయింట్స్, బిపి,షుగర్,కిడ్నీ,స్త్రీల వ్యాధుల విభాగాలకు సంబందించినటువంటి ప్రసిద్ధమైన వైద్యులు విచ్చేసి పరీక్షలు నిర్వహించి సలహాలు ,సూచనలు అందించి ఉచితంగా మందులను అందజేశారు. అదేవిదంగా రక్తపోటు,షుగర్ పరీక్షలు,డెన్సిటీ టెస్టులను ఉచితంగా నిర్వహించారు.ఉచిత వైద్యశిభిరం అద్భుతమైన విజయాన్ని సాధించి 400మందికి విలువైన ఆరోగ్య సేవలు అందించారు.ఇలాంటి కార్యక్రమాన్ని ప్రజలకోసం నిర్వహించినందుకు శ్రీనివాస హాస్పిటల్స్, హైద్రాబాద్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ యాజమాన్యాన్ని ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థలు,గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డా.కోడి శ్రీనివాసులు, రైస్ మిల్ అసోసియేషన్ నల్లగొండ జిల్లా సెక్రటరీ తేలుకుంట్ల శ్రీనివాసులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎముకల స్పెషలిస్టు డా.ప్రదీప్ రెడ్డి,జె.నరేందర్రెడ్డి, నొప్పుల స్పెషలిస్టు డా.గంగాధర్, యూరాలజీ స్పెషలిస్ట్ డా.నిషిత్రెడ్డి,జనరల్ ఫిజిషియన్ డా.మారుతిరావు, ఫిజియోథెరపీ డా.సౌమ్య,ఫార్మాసిస్ట్ వెంకట్రెడ్డి,గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ముషరఫ్, పావని మౌనిక, కృష్ణయ్య, వెంకటేశ్వర్లు, నాగరాజు, ఆంజనేయులు, విజయ్, గోపి, పాల్గొన్నారు.

# 25 వసంతాల సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ

**.... రజతోత్సవ సభకు తరలిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు**




**చండూరు,27ఏప్రిల్,ప్రభాతవార్త:** నీళ్లు నిధుల,నియామకాల పేరుతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం నేడు కాంగ్రెస్ పాలనలో అవినీతి అక్రమాలకు అడ్డాగా మారిందని బిఆర్ఎస్ పార్టీ చండూరు మున్సిపాలిటీ అధ్యక్షులు కొత్తపాటి సతీష్ అన్నారు.బిఆర్ఎస్ రజతోత్సవ సభ సందర్భంగా ఆయన పట్టణంలో పార్టీ జెండా ఎగురవేసి స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని మరచి ఎవరికి వారు దోచుకునేందుకే చూస్తున్నారన్నారు.చావు నోట్లో తలపెట్టి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం నేడు కాంగ్రెస్ పాలనలో వెనుకబడిందన్నారు.కెసిఆర్ నాయకత్వంలో పదేళ్లలో దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో తెలంగాణ నిలిచిందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి తోకల వెంకన్న,పట్టణ మహిళా అధ్యక్షురాలు సంగెపు సువర్ణ,మాజీ కౌన్సిలర్ గుంటి వెంకటేశం,వార్డు అధ్యక్షులు చొప్పరి దశరథ,భూతరాజు యాదగిరి,కుంభంపాటి గణపతి,ఇరిగి రామ




# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**50 సంవత్సరాలకు ఒక్కచోట చేరిన పూర్వ విద్యార్థులు**



**కోరుట్ల, ప్రభాతవార్త :** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1974 75 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం స్థానిక పోతని భూమయ్య గార్డెన్స్ లో నిర్వహించారు. ఈ సంవత్సరంతో వారు పదవ తరగతి పూర్తి చేసి 50 సంవత్స రాలు అవుతున్న సందర్భంగా స్వర్ణోత్సవ వేడుకలు ఘనంగా జరుపు కున్నారు. ఈ సందర్భంగా నాడు తమకు విద్యార్థులు నేర్పినటు వంటి ఉపాధ్యాయులు గుర్రాల గోపాల్, బాలగంగాధర్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాటి పూర్వ విద్యార్థులు ధనుంజయ్, చౌల పరంధాం,అశోక్ కుమార్,బూరుగు రామస్వామి గౌడ్, కంటే బుచ్చి రాజాం, తునికి సత్యనారాయణ, బింగి భూమానందంలతో పాటు 68 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదంపై వెల్లువెత్తిన నిరసన

**కోరుట్ల ప్రభాతవార్త :**



జమ్మూ కాశ్మీర్ పహల్గం లో ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారికి ఆత్మ శాంతి కలగాలని కోరుతూ కోరుట్ల పట్టణంలో కోరుట్ల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మానుక ప్రవీణ్ కుమార్ , తెలుగు మహిళల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయులంతా ఐక్యంగా ఉండాలని ఉగ్రవ్నాద శాశ్వతంగా అంతం అందించాలని, పహల్గంలో జరిగిన ఉగ్రదాడి భయంకరమైన విషాద ఘటనన్నారు. హిందువులపై జరిగిన మరణకాండని తీవ్రంగా ఖండిస్తూ మృతుల ఆత్మ శాంతి చేకూర్చేందుకు కొవ్వొత్తుల నిరసన ప్రదర్శన నిర్వహించారు. కోరుట్ల ఏకలవ్య నగరంలోని నిర్వహించిన కొవ్వొత్తుల ర్యాలీలో దేశం నాయకులు కొక్కుల మహదేవ్, గంగులు ,రాజు, శేఖర్ ,గణేష్, సదువత్తుల నరహరి, మహిళా నాయకురాలు మల్లేశ్వరి, కళ్యాణి, దివ్య ,సోనీ ,శాంత, శైలజ ,పద్మ, రాణి, శిరీష ,రాధిక ,రాజేశ్వరి పంచాక్షరి తదితరులు పాల్గొన్నారు.

# కుక్కల స్వైర విహారం



**భీమారం, ప్రభాతవార్త :**భీమారం మండలంలోని మన్నెగూడెం గ్రామంలో బొడ్డు బక్కన్నకు చెందిన బర్రెను బతికుండగానే నాలుగు కుక్కలు పీక్కు తిన్నాయి. బర్రె యజమాని గంగమల్లు మాట్లాడుతూ బర్రెను ఎప్పటిలాగే బర్ల కొట్టంలో ఉంచి తాగడానికి నీల్లు పెట్టివచ్చిన కొద్ది సేపటికే ఇలా జరిగిందన్నారు. వార్డు ప్రజలు మాట్లాడుతూ కొద్ది రోజుల క్రితం కొందరు వార్డులో పందులను వదిలినప్పటి నుండి కుక్కలు పందులను చంపడానికి రోజు వాటి వెంబడించి చంపడానికి ప్రయతిస్తున్నాయని, ఈ క్రమంలోనే బర్రెపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయన్నారు. ఇప్పటికైన ప్రభుత్వ అధికారులు స్పందించి కుక్కలను, పందులను నిర్మూలించాలని వార్డు ప్రజలతో పాటు గ్రామస్తులు కోరుతున్నారు.

## సెక్టార్ 3 డిస్పెన్సరీని సందర్శించిన సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి సెక్టార్ 3 డిస్పెన్సరీని సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీస్ డాక్టర్ కిరణ్ రాజ్‌కుమార్ ఆదివారం సందర్శించారు. చీఫ్ మెడికల్ ఆఫీసర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన మొదటిసారిగా ఆయన ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా డిస్పెన్సరీలో ఉన్న సదుపాయాలు, మందులు, వైద్య సిబ్బంది, పారామెడికల్ సిబ్బంది వివరాలు, తదితర విషయాలపై ఆరా తీశారు. వేసవికాలం దృష్ట్యా ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా వైద్య సిబ్బంది మందులు అందుబాటులో ఉండే విధంగా చూడాలని, వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆరోగ్య సూత్రాల పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ 3 డిస్పెన్సరీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహిపాల్, వైద్య సిబ్బంది ఉన్నారు.

## మే డేను జయప్రదం చేయండి

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రంలో ఆదివారం సిఐటియు జనరల్ బాడీ సమావేశం జరిగింది.మేడే కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది.ఈ సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు జి.జ్యోతి,ఎస్.రవీందర్ పాల్గొని మాట్లాడారు కార్మిక వర్గ హక్కుల దీక్ష దినం మే డే దినోత్సవాన్ని జయప్రదం చేయాల్సిందిగా కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.మే 1న వాడవాడలో గ్రామ గ్రామాన సిఐటియు జండా ఎగరవేస్తామని తెలియజేశారు.మేడే కార్యక్రమంలో గ్రామపంచాయతీ,హమాలి అంగన్వాడీ తదితర రంగాల కార్మికులందరూ పాల్గొనాలని అన్నారు.కార్మికులకు ఏ చట్టాలు లేని రోజున ఎనిమిది గంటల పని దినం కోసం కార్మికులు చేసిన వీరోచిత పోరాటాలు బలిదానాల ఫలితం గానే మేడే దినోత్సవం ఆవిర్భవించిందని అన్నారు.కానీ నేటి పాలకులు కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చి కార్మికులను బానిసలుగా చేయాలని ప్రయత్నిస్తున్నారని అన్నారు.ఐక్య పోరాటాలతో పాలకుల కుట్రలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రెడ్డి మల్ల నగేష్,వైద్య సంపత్, రాజమోళి,ఉమారాణి, భాస్కర్, ప్రశాంత్ తదితర కార్మికులు పాల్గొన్నారు

## మందులు అందజేత

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖని విఠల్ నగర్‌లో నివాసముండే మొక్క వాణి అనే నిరుపేద మహిళ గత కొన్ని రోజులుగా పక్షవాతంతో బాధ పడుతుంది. ఎలాంటి జీవనాధారం లేక మందులు కొనుక్కోలేని పరిస్థితిలో ఉండగా, విషయం తెలుసుకున్న భరోసా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు నసీమా మూడు నెలలకు సరిపడా మందులను ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్, మహేందర్, మహేష్, రమేష్ తదితరులున్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



కాలనీలోని శ్రీవాణి విద్యానికేతన్ పాఠశాలలో 2007-2008లో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా 17 సంవత్సరాల తరువాత పూర్వ విద్యార్థుల ఏకమయ్యారు. ఈ సందర్భంగా గత స్మృతులు నెమరు వేసుకున్నారు. ఆట పాటతో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆనందంగా గడిపారు. విద్యాబుద్ధులు నేర్పిన హెచ్ఎం గూళ్ళ లక్ష్మణ్ కుమార్‌ను, ఉపాధ్యాయులు సాగర్, కృష్ణ స్వామి, వి.రమేష్, ఎస్.రాజిరెడ్డి, మల్లేశం, యుగేంధర్, నజీమా బేగం, రేణుకలకు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సందీప్, హరీష్, రాజేంద్రప్రసాద్, పి.రవి, కాంతారావు, జి.రవి, నవ్య, సౌజన్య, దివ్య, ప్రియాంక, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ లో అపూర్వ విద్యార్థుల సమ్మేళనం

### 42 యేళ్ల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల 1982 83 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం సుల్తానాబాద్ మండలం నరసయ్య పల్లె గ్రామ శివారులోని విజయ గార్డెన్స్ లో వైభవోపేతంగా జరిగింది. అప్పటి గురువులు సాంబయ్య, రఘు, రామచంద్ర రెడ్డి, వెంకటేశ్వర్లు లు ముఖ్యఅతిథిలు గా హాజరై ఆశీస్సులు అందజేశారు. అన్ని బంధాల కంటే స్నేహబంధం మే గొప్పదని అన్నారు. ప్రస్తుతం వైజ్ఞానికంగా ఎంతో అభివృద్ధి చెందుతున్నప్పటికీ. మానవ సంబంధాల మనుగడ ప్రమాదం అంచున పయనిస్తోందన్నారు. మానవ సంబంధాలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని గురువులు సూచించారు. ఈ కార్యక్రమంలో కడారి అశోక్ రావు, మిన్హాజ్ అహ్మద్, టీ,కే. శ్రీనివాస్, పురం హరికిషన్, రమాదేవి, సామల హరికృష్ణ, వల్స నీలయ్య, దేవయ్య, మధుసూదన్ రెడ్డి, అంజమ్మ , మల్లేశం, మల్లయ్య, రాజయ్య, శ్రీనివాస్, శంకరయ్య, రహీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురువులను ఘనంగా సన్మానించారు అమరులైన పూర్వ విద్యార్థులకు శ్రద్ధాంజలి ఘటించారు. పూర్వ విద్యార్థులను జ్ఞాపికలతో సన్మానించారు.

## ఎంపిక పరీక్ష

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని అంతర్గత అభ్యర్థులకు సర్వే మజ్దూర్ ఎంపిక పరీక్షను స్థానిక సెక్టార్ 2 పాఠశాలలో ఆదివారం నిర్వహించారు. 199 మంది అభ్యర్థులు ఈ పరీక్షకు హాజరయ్యారు. సర్వే మజ్దూర్ ఖాళీలను భర్తీ చేయడం కోసం పరీక్షలు పారదర్శకంగా నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా అభ్యర్థులకు వచ్చిన మార్కుల ఆధారంగా రిజర్వేషన్ ప్రాతిపదికన ఎంపిక చేయడం జరుగుతుందని ఎస్ఓటు జిఎం గోపాల్ సింగ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, ఏరియా సర్వే ఆఫీసర్ లక్ష్మి ్మ రాజు, సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి, సీనియర్ పర్సన్ ఆఫీసర్ ఫిరోజ్ ఖాన్, సీనియర్ సర్వే ఆఫీసర్ ఆడేపు భాస్కర్, రావుల దామోదర్, వెల్ఫేర్ ఆఫీసర్ ఇక్బాల్ షరీఫ్, ఆఫీసు సూపరింటెండెంట్ వూట్ల దేవాచారి, అన్వేష్, సంతోష్ కుమార్, ఇన్‌ఛార్జి హెడ్‌మాస్టర్ స్వర్ణలత, పాఠశాల సిబ్బంది, జూనియర్ ఇన్‌స్పెక్టర్ అక్బర్ అలీ, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త



## బిఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలిన టిబిజికెఎస్ శ్రేణులు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎల్కతుర్తిలో చేపట్టిన రజతోత్సవ సభకు టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో యూనియన్ శ్రేణులు ఆదివారం తరలి వెళ్లారు. తరలి వెళ్లిన వారిలో యూనియన్ కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు చెరుకు ప్రభాకర్ రెడ్డి, నాయకులు బేతి చంద్రయ్య, ఐ.సత్యం, అనిల్ రెడ్డి, కూర తిరుపతి, రవితేజ, వెంకటేష్, దాసరి శ్రీనివాస్, జాడి వెంకటి, బొడ్డు రమేష్, రవి, శ్రీనివాస్, శ్రీకాంత్, రాజశేఖర్, మనోజ్, మహేందర్, నాగయ్య, ఎస్ఆర్‌సి రెడ్డి, రాకేష్, రాజు తదితరులున్నారు.

## బిఆర్ఎస్ సభకు తరలి వెళ్లిన పార్టీ శ్రేణులు


కాల్వశ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండలంలోని ఆయా గ్రామాల నుంచి ఆదివారం ఎల్కతుర్తిలో నిర్వహించే బిఆర్ఎస్ వజ్రోత్సవ మహాసభకు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. మాజీ ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్ టిఆర్ఎస్ జండా ఊపి వాహనాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సంపత్ యాదవ్ మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు నిర్వహించిన బిఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. కాంగ్రెస్ పార్టీ పరిపాలనపై ప్రజల్లో వ్యతిరేకత పవనాలు వీస్తున్నాయని, ఈ రాష్ట్ర ప్రజలంతా మళ్లీ కెసిఆర్ పాలన కోరుకుంటున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూ నేటి సంపత్ యాదవ్, సింగిల్ విండో చైర్మన్ గజవెల్లి పురుషోత్తం, మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి, నాయకులు పుప్పాల నాగార్జున్ రావు, నిదానపురం దేవయ్య, సారంగపాణి, మాదాసు చంద్రు, కొట్టే రవీందర్, ఆడెపు రాజు, ఎండి ఇబ్రహీం, బుర్ర సదానందం ,నూనేటి కుమార్ యాదవ్, కూకట్ల నవీన్ యాదవ్, ధర్మల రవి ఆ పార్టీ మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీలు, బిఆర్ఎస్ నాయకులు వాహనాలల్లో తరలి వెళ్లారు.

## జీవో నెంబర్ 33 అమలు చేయాలని వినతి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



రామగిరి గెస్ట్‌హౌస్‌లో సింగరేణి ్డెరెక్టర్ (పా)ను సింగరేణి మాదిగ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సొప్పదండి దుర్గాప్రసాద్, మర్యాదపూర్వకంగా కలిసి, శాలువా కప్పి సన్మానించారు. ఇటీవల సింగరేణి ఇటీవల విడుదల చేసిన నోటిఫికేషన్‌లో జీవో నెంబర్ 33 అమలు పరచాలని ఈ సందర్భంగా వినతి పత్రాన్ని అందజేసి కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బొంకూరి మోహన్, నాయకులు వడకాపురం చంద్రమోళి, బాణేష్‌లు తదితరులున్నారు.

# పేద ముస్లింల అభ్యున్నతే బిజెపి లక్ష్యం

**వక్ఫ్ బోర్డు రద్దుతో పేద ముస్లింలకు న్యాయం**

**వక్ఫ్ బోర్డు రద్దు ప్రజలలో అవగాహన కల్పించాలి**

**పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





పేద ముస్లింల అభ్యున్నతే బిజెపి లక్ష ్యమని పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి పేర్కొన్నారు జగిత్యాల పట్టణంలో ధర్మపురి రోడ్డులో బిఎల్ఎన్ గార్డెన్ లో ఆదివారం భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన వక్ఫ్ బోర్డు చట్టం అవగాహన సదస్సులో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి కిషన్ మోర్చా జనరల్ సెక్రెటరీ మధుసూదన్ రెడ్డి జగిత్యాల జిల్లా ఇంచార్జ్ బి ఎల్ ఎన్ రెడ్డి వక్ఫ్ బోర్డు ఇంచార్జి మోనిక సుంకర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు గతంలో ఏనాడో ఏర్పాటు చేసిందని దీనితో పేద ముస్లింలకు ఎలాంటి లాభం లేదని ఉన్నత వర్గాల ముస్లింల అభ్యున్నతి కోసమే ఏర్పాటు చేసుకున్న ఈ బోర్డును కేంద్ర ప్రభుత్వం అన్ని విధాల ఆలోచించి రద్దు చేయడం జరిగింది అని పేర్కొన్నారు వక్ఫ్ బోర్డు రద్దుతో పేద ముస్లింలకు అన్ని రకాల న్యాయం జరుగుతుందని కొందరు మాయ మాటలు చెప్పి కొందరు ముస్లింలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అలాంటి వాటిని ఎవరు నమ్మవద్దని పేర్కొన్నారు. పలువురు మాట్లాడుతూ మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు పై ప్రజలలో అవగాహన తీసుకురావాల్సి న బాధ్యత భారతీయ జనతా పార్టీ కార్యకర్తలా అందరి పైన ఉన్నదని ముస్లింలలో కొందరికి తప్ప పేదలకు ఎలాంటి లాభం చేకూరడం లేదని అదే విధంగా ముస్లిం లకు న్యాయం జరిగే విధంగా ఎలాంటి ఆక్రమాలకు పాల్పడకుండా అన్ని చట్టపరంగా నిర్వహించే విధంగా చట్టాన్ని తీర్చిదిద్దడం జరిగింది అని ఇట్టి విషయాన్ని ప్రజల్లోకి తీసుకపోవల్సి న బాధ్యత కార్యకర్తల అందరి పైన ఉన్నదని పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ పదాధికారులు మండల అధ్యక్షులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## వేల్గొండ గ్రామ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ధర్మపురి, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా, బుగ్గారం మండలం వెల్గొండ గ్రామానికి చెందిన ప్రభుత్వ పాఠశాల లోనీ పూర్వ విద్యార్థులు ఆదివారం ధర్మపురి పట్టణంలోని వాసవి మినీ ఫంక్షన్ హాల్ లో కలుసుకొని పూర్వ విద్యార్థుల సమ్మే కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. వెల్గొండ గ్రామంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 2006 2007 సంవత్సరానికి సంబంధించిన ఎస్ఎస్సి మిత్ర బృందం కలుసుకొని ఆటపాటలతో ఆనందోత్సాహాలతో చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.ప్రస్తుతం వారందరూ వివిధ రంగాలలో స్థిరపడగా, వారికి విద్యా బోధనలు అందించిన ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ వారిని సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ స్నేహమేర జీవితం స్నేహమేరా శాశ్వతం అంటూ చిన్ననాటి జ్ఞపకాలను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమానికి 2006 2007 సంవత్సరంలో విద్యార్థిని విద్యార్థులకు విద్యను బోధించిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులు ప్రారంభించాలి

**టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సోమశేఖర్**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులు ప్రారంభించాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సోమశేఖర్ డిమాండ్ చేశారు. ఆదివారం వరంగల్ హంటర్ రోడ్ లోని ఆవోపా భవన్ లో జరిగిన టీఎస్ యుటిఎఫ్ ఉద్యమ తరగతులను ఆయన ప్రారంభించారు .ఈ ఉద్యమ తరగతులకు టీఎస్ యుటిఎఫ్ హనుమకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్షులు సిహెచ్ రవీందర్ రాజు ,తాటికాయల కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ ఉద్యమ చరిత్ర గురించి వక్తగా సోమశేఖర్ బోధించారు .అలాగే లీవ్ రూల్స్, సర్వీస్ రూల్స్ గురించి మరో రాష్ట్ర కార్యదర్శి కే రంజిత్ కుమార్ వక్తగా వ్యవహరించారు. ఈ సందర్భంగా కే సోమశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షి ంచుకోవాలని, ప్రాథమిక విద్యను బలోపేతం చేయాలని, ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుని నియమించాలని అన్నారు.. ఇంకా ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శిలు పెండెం రాజు, సి సుజన్ ప్రసాద్ రావు ,, జిల్లా ఉపాధ్యక్షులు ఏ రాజారాం, మేకిరి దామోదర్, ఎస్ జ్యోతి ,ఎం అన్నా దేవి ఇంకా రెండు జిల్లాల కార్యదర్శులు సిహెచ్ లింగారావు, సి ఎస్ ఆర్ మల్లిక్ ,పి చంద్రయ్య, కే రమేష్, రేణుక ,గుండు కరుణాకర్ ,పాక శ్రీనివాస్ ,నామోజు శ్రీనివాస్ ,పద్మలత ,మండల బాధ్యులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని అంబేద్కర్ విగ్రహానికి వినతి..

*ఎడ్యుకేషన్ కేయు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:*

కాకతీయ యూనివర్సిటీ దూరవిద్య ప్రాంగణంలోని అంబేద్కర్ విగ్రహానికి పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. పార్ట్ టైం అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ వై. రాంబాబు మాట్లాడుతూ వివిధ యూనివర్సిటీలలో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. పార్ట్ టైం అధ్యాప కులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ నెరవేర్చాలని కోరారు. జనరల్ సెక్రెటరీ డాక్టర్ నరేందర్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 12 విశ్వ విద్యాలయాలలో 927 మంది పార్ట్ టైం ఆధ్యాపకులకు మినిమం టైం స్కేల్ ఇవ్వాలని కోరారు. ఈ సంద ర్భంగా ఎస్ డిఎల్సిఇ లోని జ్యోతిబాపూలే దంపతుల విగ్రహాలకు, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి వినపత్రం అందజేసి నిరసన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పార్ట్ టైం అధ్యాపకుల సమస్యను మానవతా కోణంలో చూసి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తిరునహరి శేషు డాక్టర్ విజయకుమార్ డాక్టర్ బిక్షపతి డాక్టర్ బాలకృష్ణ డాక్టర్ శ్రీధర్ డాక్టర్ రాజేందర్ డాక్టర్ కుమార్ డాక్టర్ నాగరాజు డాక్టర్ దాసు డాక్టర్ ఫణీంద్ర డాక్టర్ సురేష్

## బిఆర్ఎస్ జెండా ఆవిష్కరించిన చల్లా

*నడికూడ, ఏప్రిల్ 27,ప్రభాతవా*

హ్తనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం నడికూడ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుక సందర్భంగా పార్టీ జెండాను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు కల్లల్లో ఆనందం చూడాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యము

**-ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి**

*సంగెం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త*

సంగెం మండల కేంద్రంలోని ఝాన్సీలక్ష్మిబాయి, గ్రామీణ పేదిరక నిర్మూళన సంస్థ(ఐకేపి) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాకే రైతు కల్లల్లో ఆనందం కనపడుతుందని రైతులు పండించిన సన్నవడ్లకు ప్రత్యేకంగా బోనస్ అందించడంతో వారి ఆనందానికి అవదులు లేవని, ప్రతి ఒక రైతుకు, ప్రతి క్వింటాకు రూ.500 ఇవ్వడంతో పాటు ఇటు రైతుబంధు అదనంగా ఎకరాకు ఆరు వేలు బ్యాంకులో వేస్తుందని, ఇప్పటి వరకు నాలుగు ఎకరాల వరకు రైతుబంధు అందివ్వడం జరిగిందని, నాలుగు ఎకరాల పై త్వరలోనే రైతుబంధు తమ ఖాతాల్లో జమచేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. చింతలపల్లి గ్రామానికి చెందిన ధరావత్ శ్రీనివాస్ అనే రైతు అతను పండించిన 280 క్వింటాళ్ల సన్న వడ్లకు 1,42000 బోనస్ అందగా, అదే గ్రామానికి చెందిన బోడ నర్సింహా అనే రైతుకు 150 క్వింటాళ్ల సన్నాలకు 75000 బోనస్‌తో లబ్ధిపొందారని వీరి కళ్లల్లో తమ ఆనందాన్ని తిలకరించారని ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఆ రైతులను ఘనంగా అభినందించారు. మిగతా రైతులు కూడా తమరు పండించిన ధాన్యాన్ని ప్రైవేటు వ్యక్తులకు అమ్మి నష్టపోవద్దని ప్రభుత్వం నియమించిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు తమ వరి ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధరతో పాటు బోనస్ పొందాలని ఆయన రైతులను కోరారు. నాటి కేసిఆర్ కుటుంబ పాలనలో తెలంగాణ రాష్ట్రం అప్పుల ఊబిలో దిగబడిపోయి రాష్ట్రం దీవాల తీసే దిషగా ముందు వరుసలో ఉంచారని ఆయన నాటి కేసిఆర్ పాలనపై దుయ్యబట్టారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ తెలంగాణ అభివృద్ధిని ఫణంగా పెట్టుకొని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచంలోనే ఒక రోల్డ్ మోడల్‌గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతోనే నిరంతరం శ్రామికుడిలా కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నాటి ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫి చేసిన ఘనత కాంగ్రెస్ ప్రజాప్రభుత్వానిదే అని నాడు కేసిఆర్ ప్రభుత్వం ఇచ్చిన దొడ్డు బియ్యాన్ని రద్దు చేసి పేదోడి కడుపు నింపడమే లక్ష్యంగా సన్నబియ్యం అందించాలనే సంకల్పంతో రేషన్ కార్డు ఉన్న ప్రతి లబ్ధిదారునికి ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం పంపిణి చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని ఆయన అన్నారు.

## కొనసాగుతున్న కాంట్రాక్ట్ అధ్యాపకుల సమ్మెఎడ్యుకేషన్

*ఎడ్యుకేషన్ కేయు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:*

కాకతీయ యూనివర్సిటీ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు 9వ రోజు తమ సమ్మెను కాకతీయ యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ ఎదురుగా కొనసాగించారు. ఈ సందర్భంగా కాంట్రాక్ట్ ప్రొఫెసర్ జేఏసీ నేతలు డా. శ్రీధర్ కుమార్ లోద్, డా.సాదు రాజేష్, తదితరులు మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వివిధ యూనివర్సిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల కి ఉద్యోగ భద్రత కల్పించాల్సి న బాధ్యత ఉందని, లేనట్లయితే రాష్ట్రంలో 12 యూనివర్సిటీలు సంక్షోభంలోకి వెళ్లబోతున్నాయని, అనేక సంవత్సరాల తరబడి విద్యా ప్రమాణాలను కాపాడుతున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను విస్మరించడం తగింది కాదని ఈ సందర్భంగా విమర్శించారు 1200 కు పైగా కుటుం బాలు ఆవేదనతో సమ్మెలోకి రావడం జరిగిందని ఆయా యూనివర్సిటీలో వి.సీలు బాధ్యతలు తీసుకొని ఈ సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ సతీష్ , డా.జూల సత్య,డా. సూర్యనా రాయణ, డా. చంద్రశేఖర్, డా. రఘు వర్ధన్ రెడ్డి, డా.సునీత, డా. భాగ్య, డా. సుకన్య, డా. ఉషా కిరణ్,డా.శ్రీలత, డా. సత్యనారాయణ డా.విద్యాసాగర్,డా. బ్రహ్మం, డా. రంజిత, డాక్టర్ కే మధుకర్ రావు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ ఆరూరి సూర్యం డాక్టర్ రమేష్ సౌజన్య, లక్షి ్మ, తదితరులు పాల్గొన్నారు.

## 29 వ డివిజన్ లో క్షేత్ర స్థాయి లో పర్యటించిన మేయర్ వాసవి

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

వరంగల్ నగర మేయర్ ప్రాతినిధ్యం వహిస్తున్న 29 వ డివిజన్ పరిధి లోని వాసవి కాలనీ రామన్న పేట గాంధీ బొమ్మ గంగపుత్ర వీధి ప్రాంతాల్లో నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి ఆదివారం క్షేత్ర స్థాయి లో పర్యటించారు. ఈ సందర్భం గా స్థానికం గా ఉన్న శానిటేషన్ డ్రైన్ సి సి రోడ్ ల ఏర్పాటు తదితర సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకొని పరిష్కరించడానికి గాను అధికారులతో చరవాణి లో మాట్లాడిన మేయర్ వేగవంతం గా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ స్థానికం గా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరు గా అడిగి తెలుసు కోవడం జరిగిందని సుదీర్ఘం గా అపరిష్కృతం గా ఉన్న సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని ఈ సందర్భం గా మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షులు ఓరుగంటి పూర్ణ వడ్లకొండ విజయ్ పసునూరి చందర్ పాకాల సాంబయ్య దేవరకొండ కృష్ణ అప్పరాజు లక్షీ ్మ కొలిపాక పద్మ సౌరం పద్మ స్థానిక పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

**వరంగల్ సభకు తరలి వెళ్లిన మండల టిఆర్ఎస్ నాయకులు**

*నరసింహుల పేట.. ప్రభాతవార్త 26*

నేడు వరంగల్ లో తలపెట్టిన టిఆర్ఎస్ పార్టీ రజోత్సవ సమావేశానికి మండలాల నుండి టిఆర్ఎస్ నాయకులు భారీగా తరలి వెళ్లారు ఈ సందర్భంగా ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు గూగుల్ రవికుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో హామీ ఇచ్చి అధికారం చేపట్టి ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదన్నారు

## వీర్నపల్లి మండలంలో ప్రధాని నరేంద్ర మోదీ మన్‌కి బాత్

వీర్నపల్లి ప్రభాత వార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల కేంద్రంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడే 121 వ మన్ కి బాత్ ప్రోగ్రాం వీక్షి ంచడానికి వీర్నపల్లి మండల మన్ కి బాత్ కార్యక్రమం ఇంచార్జి మున్సిపల్ కౌన్సిలర్ గూడూరి భాస్కర్ ముఖ్యఅతిథిగా వచ్చి మండల నాయకులతో కలసి కార్యక్రమన్ని చూడటం జరిగింది ఇట్టి కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు లక్ష్మి నాయక్ ఆధ్వర్యంలో ప్రధాని మన్ కిబాత్ ప్రోగ్రాంలో పాల్గొన్న భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ప్రధాన కార్యదర్శులు పిట్ల నాగరాజు భట్టు పిర్యా,మాలోత్ ప్రకాస్ నాయక్,బానోత్ శ్రీనివాస్ నాయక్, మడుగుల లింబాద్రి, భూత ఎల్లయ్య, మామిండ్ల మల్లయ్య, ఇస్లావత్ రాజు, భూక్యా ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## లాల్సింగ్ తండా ఒడ్డెర కాలానికి మంచినీటి సౌకర్యం

వీర్నపల్లి ప్రభాత వార్త:



మండలంలోని లాల్సింగ్ తండా గ్రామం వడ్డెర కాలనీలో కలెక్టర్ నిధులనుండి బోరు వేయడం జరిగినది ఆదివారం రోజు బోర్ కు మోటారు పంప్ సెట్ బిగించి కాలనీ ప్రజలకు మంచినీటి సౌకర్యం కల్పించిన వీర్నపల్లి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లాకవత్ రాములు నాయక్ చేతులమీదుగా ప్రారంభించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పని నరసింగం, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు పని శివరామకృష్ణ,లాల్ సింగ్ తండా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు భూక్య. విట్టల్ నాయక్, భూక్య రాంరెడ్డి, గుగులోత్ లింగమూర్తి, తదితరులు పాల్గొన్నారు

## మే డే ను విజయవంతం చేయాలి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:

మే డే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏ ఐ టి యు సి జిల్లా కార్యదర్శి కడారి రాములు పిలుపునిచ్చారు. మండలములోని వల్లంపట్ల, పొత్తూరు,కంది కట్కూరు గ్రామాల్లో ఆదివారం కరపత్రం ఆవిష్కరించారు. కేంద్ర ప్రభుత్వం విదేశీ పెట్టుబడులకు అనుకూలంగా 29 చట్టాలను మార్చే ప్రయత్నం చేస్తుందని సూచించారు. అలాంటి ప్రయత్నం మానుకోవాలని, లేని పక్షములో తీవ్ర నిరసనలు ఎదురుకుంటుందని హెచ్చరించారు.అన్ని వర్గాల కార్మికులు జిల్లా కేంద్రంలో జరిగే కార్యక్రమానికి అదికసంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అజ్జ వేణు, భూమిరెడ్డి, బక్కయ్య,భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు దప్పు స్వామి,జక్కనిపెల్లి బాబు,జక్కనిపెల్లి రవి,సందేవేని ఎల్లయ్య,జక్కనిపెల్లి కొమురయ్య, కొత్తపెల్లి రవి,మల్లమారి కనకరాజు,ఎర్రవెల్లి బాబు,మంద శ్రీను,ఎర్రవెల్లి రాజు, మోహన్, శేఖర్ పాల్గొన్నారు.



## మద్దిమల్ల నుండి బిఆర్ఎస్ పార్టీ రాజతోత్సవ సభకు

వీర్నపల్లి ప్రభాత వార్త:



మద్దిమల్ల బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో కేసీఆర్ వరంగల్ సభకు వెళ్లిన మండలంలోని మద్దిమల్ల గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మద్దిమల్ల నుండి రెండు బస్సులో గ్రామం నుండి 100 మంది వెళ్లినట్లు తెలిపారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభకు కదిలిన జనం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ రజతో త్సవ భారీ బహిరంగ సభకు ప్రజలు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. ముందుగా అన్ని గ్రామాల్లో పార్టీ జెండాను ఆవిష్కరించారు. 25 ఏండ్ల పార్టీ ప్రస్థానములో ఎదుర్కొన్న అనేక సవాళ్ళను అధికమిస్తూ ముందుకు సాగుతున్న తరుణములో సభ జరగడం శుభ సూచకం అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు పల్లె నర్సింహారెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ వేణు, నాయకులు కేతిరెడ్డి నర్సింహా రెడ్డి,రవీందర్ రెడ్డి,రఘు, సాదుల్, అనిల్, రాజిరెడ్డి,ప్రశాంత్, వనపర్తి ముత్తయ్య, బాబు,మల్లేశం, రాజిరెడ్డి,వినయ్, నర్సయ్య, వెంకట్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, పోచయ్య, రాజు తదితరులు ఉన్నారు.

## మేడే కార్యక్రమాలను విజయవంతం చేయండి

### -సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమ

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండలం కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో ప్రపంచ కార్మిక దినోత్సవం 139 "మేడే" కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను మండల సిఐటియు నాయకులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ మాట్లాడుతూ కార్మిక వర్గం,కష్టజీవులు పోరాడి హక్కులు సాధించిన రోజు మేడే అని అన్నారు.సిఐటియు ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా మేడే కార్యక్రమాలను ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని మే 1 వ తేదీన ఉదయం 8 గంటలకు మండల కేంద్రంలోని సిఐటియు కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా పని చేస్తున్న అన్ని రంగాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తంగళ్ళపల్లి పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ నాయకులు కుడిక్యాల కనకయ్య , కోడం వేణు,అన్నల్దాస్ గంగాధర్,వార్పిన్ వర్కర్స్ యూనియన్ నాయకులు అవధూత హరిదాసు, వైపని వర్కర్స్ యూనియన్ నాయకులు బండారి అంబదాసు,కూచన శంకర్,స్వర్గం ప్రకాష్,జానీ, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు..

సిరిసిల్ల వార్త

## ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండల వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పార్టీ జెండాను ఆవిష్కరించి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు రాజన్న మాట్లాడుతూ మండలంలో 25వ బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించామన్నారు.తెలంగాణ రాష్ట్రం కెసిఆర్, కేటీఆర్ ల సారధ్యంలోనే సుభిక్షంగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న,ప్యాక్స్ చైర్మన్ లు బండి దేవదాస్,కోడూరు భాస్కర్,మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య,మాజీ ఎంపీపీ పడగల మానస,మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సింగిరెడ్డి రవీందర్ రెడ్డి,ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి,మాజీ జిల్లా సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షుడు మాట్ల మధు,బిఆర్ఎస్ నాయకులు,జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్,మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...వరంగల్ బిఆర్ఎస్ రజతోత్సవ సభకు పెద్ద ఎత్తున కదిలిన జనం ..వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ భారీ బహిరంగ సభకు మండల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, ప్రజలు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు.25 ఏండ్ల పార్టీ ప్రస్థానములో అనేక సవాళ్ళను అధికమిస్తూ పార్టీ ముందుకు సాగుతున్న తరుణములో సభ జరగడం శుభ సూచకం అని బిఆర్ఎస్ నేతలు హర్షం వ్యక్తం చేశారు.కెసిఆర్,కేటీఆర్ ల నాయకత్వం వర్ధిల్లాలి అంటూ బహిరంగ సభకు బిఆర్ఎస్ నేతలు,కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.

## వీర్నపల్లి మండలం నుండి కేసీఆర్ సభకు

వీర్నపల్లి ప్రభాత వార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం నుండి బి ఆర్ ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రోజు మండలంలోని అన్ని గ్రామాల నుండి పెద్ద ఎత్తున వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే బి ఆర్ ఎస్ పార్టీ అధినేత తెలంగాణ సాధకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి మాట్లాడే 25 వసంతల రజతోత్సవ సిల్వర్ జూబ్లీ వేడుకలకు మండలంలోని అన్ని గ్రామంలలో బి ఆర్ ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణలు చేసి వీర్నపల్లి మండలం నుండి రైతులు బి ఆర్ ఎస్ పార్టీ అన్ని శాఖల కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు యువకులు బి ఆర్ ఎస్ పార్టీ అభిమానులు అధికసంఖ్యలో తరలి వెళ్లడం జరిగింది రాజిరెడ్డి, మడుగుల మల్లేశం,బోయిని రవి,గుగులోతు శ్రీరాం నాయక్,గుగులోతు రమేష్ నాయక్,దర్శనాల రామస్వామి,గద్దరాశి భగవంతం, కంటం రజినీకాంత్,కంటం నాగరాజు,గంగాధరి రాజు, పసుల బాబు, గంగాధరి అనిల్, జోగుల నవీన్ తదితరులు ఉన్నారు

## మంత్రి దామోదర రాజానర్సింహకు ఆహ్వానం

**-బసవేశ్వర్ జయంతికి రావాలని పిలుపు**

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త :



ఈనెల 30 న రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే బసవేశ్వర జయంతి కార్యక్రమానికి రావాల్సిందిగా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజానర్సింహాకుఉత్సవా కమిటీ ఆహ్వానం పలికారు.ఆదివారం హైదరాబాద్ లో బసవేశ్వరా ఉత్సవా కమిటీ చైర్మన్, ఎంపీ సురేష్ శెట్కార్, జగిత్యాలకు చెందిన ఉత్సవ కమిటీ సభ్యులు గుంటి జగదీశ్వర్ లు ఆహ్వాన పత్రిక అందజేశారు.రవీంద్రభారతిలో జరిగే కార్యక్రమంలో పాల్గొనాలని వారు కోరారు.

## ఎమ్మెల్సీ అంజిరెడ్డిని మర్యాదపూర్వంగా కలిసిన బీజేపీ నాయకులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నామైల్ అంజి రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన బిజెపి సీని యర్ నాయకులు రాజు సి పెల్లి రవీందర్. జగి త్యాల జిల్లా కేం ద్రానికి ఆదివారం విచ్చే సిన పట్టభద్రుల ఎమ్మె ల్సీ చిన్నామైల్ అంజి రెడ్డి ని సీపెల్లీ రవీందర్ నివా సంలో మర్యాద పూర్వ కంగా కలిశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఏ సి ఎస్ రాజు, నరేం దులూ శ్రీనివాస్, గంద్ర ప్రసాద్ రావు, సిరికొండ శ్రీనివాస్ కట్ట విజయ్, అంకార్ సుధాకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మేడే వాల్ పోస్టర్స్ విడుదల

గోదావరిఖని, ప్రభాతవార్త:



ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో ఎఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి ఆద్వర్యంలో 139వ మేడే వాల్ పోస్టర్స్‌ను నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం పాల్గొని మాట్లాడుతూ 2025 మే 1 న జరిగే!! 139 వ మేడే వేడుకలను సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని గనులు, డిపార్ట్మెంట్స్, ఓసిపిలలో కార్మిక వర్గం ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి ఉపాధ్యక్షులు మాదన మహేష్, సహాయ కార్యదర్శి రంగు శ్రీను, నాయకులు సిద్దమల్ల రాజు, ఎం.చక్రపాణి, చెప్యాల భాస్కర్, మానాల శ్రీనివాస్, పొన్నాల వెంకటయ్య, కారంపూడి వెంకన్న, నాయిని శంకర్, అజిమొద్దిన్, బండి మల్లేష్, బి.సమ్మయ్య, ఇజ్జగిరి రాజు, నారగోని వెంకటేశ్వర్లు, ఎజ్జ రాజయ్య, సోషల్ మీడియా ఇంచార్జీ చంద తిరుపతి, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ గ్రామీణ డాక్ కర్మచారి సంఘ్ కమిటీ ఎన్నిక

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణం లోని వైశ్య భవన్ ఆవరణలో ఆదివారం భారతీయ మజ్దూర్ సంఘ్ (బిఎంఎస్ ) అనుబంధ భారతీయ గ్రామీణ డాక్ కర్మచారి సంఘ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమావేశంలో నిర్వహించారు.ఈ సమావేశం లో జిల్లా కమిటీని ఎన్నుకున్నారు జిల్లా కన్వీనర్ గా భోగా సత్తన్న సభ్యులుగా జి తిరుపతి, కడారి అజయ్, మెరుగు శంకరయ్య, రామడుగు సుధాకర్, అణుగు రాజేశ్వర్ రెడ్డి, నాందేల్లి ప్రకాష్ రావు,డి చంద్రశేఖర్,రాకేష్ ల ను నియమించారు,భారతీయ పోస్టల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కరీంనగర్ డివిజన్ అధ్యక్షులుగా దాడి మల్లేశం, సూపర్వైజర్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా సకినాల అనిల్ కుమార్ ను ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో నాగుల ఆంజనేయులు,బైరి ప్రదీప్,ఎస్పి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ రవీంద్ర భారతిలో జగిత్యాల జిల్లా కవులకు సన్మానం

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ జనజాగృతి కళా సమితి ఆధ్వర్యంలో జరిగిన కవి సాయంత్రం సోషల్ మీడియా గ్రూపు ఏడవ కవి సమ్మేళనం కార్యక్రమం హైదరాబాద్ రవీంద్ర భారతి కళా క్షేత్రంలో తెలుగు రాష్ట్రా ల నుండి పలువురు కవులు రచయితలు పాల్గొన్న ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన కవయిత్రి మార విజయలక్ష్మి శ్రీ ఐకేపీ ఎపియం కవి వోదెల గంగాధర్ కి శాలువ, జ్ఞాపికలతో సినీ గేయ రచయిత మోనశ్రీ మల్లిక్, కరీంనగర్ ఫిల్మ్ సొసైటీ అధ్యక్షులు పొన్నం రవి చంద్ర, కవి సాయంత్రం గ్రూపు అధ్యక్షులు ముక్కెర సంపత్ చేతుల మీదుగా సన్మానించారుఅంతకు ముందు ప్రజా కవి అందెశ్రీ హాజరై కవిత్యంపై రచనలపై ఉద్యమాలపై కవులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్టం ల నుండి పలువురు సాహితీ వేత్తలు పాల్గొన్నారుసన్మానం పొందిన కవులను జిల్లాకి చెందిన కెవి నరేందర్ బూర్ల చంద్రశేఖర్ గుండేటి రాజు కట్టి వేణు చింతల గంగాధర్ శ్రీలక్ష్మి శ్రీ లావణ్య లక్ష్మి శ్రీ మాడిశెట్టి శ్రీనివాస్ అనిత బండి విజయ్ కోల. శ్రీనివాస చక్రవర్తి ఇంకా పలువురు అభినందించారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖని గాంధీనగర్‌లో గల గీతాంజలి ఉన్నత పాఠశాల 200405 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. 20 సంవత్సరాల తర్వాత ఎక్కడెక్కడో స్థిరపడి ఉన్నవారంత ఒకచోట కలుసుకుని గత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ వారి జీవనస్థితిగతులను తెలుసుకొని రోజంతా ఆనందంగా గడిపారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కంది రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## మే డే ను జయప్రదం చేయండి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో ప్రపంచ కార్మిక దినోత్సవ 139 వ మే డే పోస్టర్ ను ఆదివారం ఆవిష్కరించారు.ఈ సందర్బంగా పలువురు మాట్లాడుతూ రాజ్యాంగంలో కల్పించిన చట్టాల ప్రకారం ఎనిమిది నెలల పనితో పాటు కనీస వేతనాలు సంక్షేమ పథకాలు అసంఘటిత రంగంలోని కార్మికులకు పని భద్రతతో పాటు ఈఎస్ఐ పిఎఫ్ కనీస పెన్షన్ ఇవ్వాలన్నారు అలాగే ప్రపంచంలోని కార్మికులంతా అమరవీరులను తలుచుకుంటూ అన్ని వాడలలో కార్మిక అడ్డాలలో పట్టణ మండల కేంద్రాలలో అరుణ పతాక ఎగురవేసి కార్మికులు చైతన్యపరచాలన్నారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కమిటీ అధ్యక్ష సుతారి రాములు, జిల్లా కార్యదర్శి ఎండి ముక్రం, మునుగోరి హనుమంతు, ఇరుగురాల భూమేశ్వర్, రామిల్ల రాంబాబు, రాచర్ల సురేష్,వెన్న మహేష్,ధర్మయ్య,తదితరులు పాల్గొన్నారు

## శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సౌందర్యలహరి పారాయణం

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:





స్థానిక గుట్ట రాజేశ్వర స్వామి దేవస్థానం, రోడ్డులో గత రెండు వారాల క్రితం, ప్రముఖ జ్యోతిష వాస్తు,పౌరాణిక, వేద, పండితులు,అభినవ సుఖ,పురాణ వాచస్పతి,శ్రీమాన్ నంబి వేణుగోపాలచార్య కౌశిక గారి మనవడు నంబి వాసుదేవా ఆచార్య గారిచే ప్రాణ ప్రతిష్ట జరిగిన పద్మా వతి,గోదా, సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో ఈరోజు అమా వాస్య పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని సౌందర్యలహరి టీం నిర్వాహకులు గంప రజిని, నార్ల రజిని,పాత రాధ,గార్ల ఆధ్వర్యంలో, వందలాది మంది మహిళలు, సామూహిక సౌందర్యలహరి పారాయణం చేశారు. నిర్వాహకులు వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. భక్తులందరికీ అన్న ప్రసాదం నిర్వాహకులు ఏర్పాటు చేశారు. మహిళలు ఆటపాటల తో, కోలాటాలతో, కేరింతలతో, అలరిం చారు. కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు యాంసాని మహేష్, సుజాత దంపతులు, ఆలయ ట్రస్ట్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ ,పార్ట్ టైం అధ్యాపకులను క్రమబద్ధీకరించాలి

*కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలో 12 యూనివర్సిటీ లలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ,పార్ట్ టైం అధ్యాపకులను క్రమబద్ధీకరించాలని, కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీలో కాంట్రాక్ట్ పార్ట్ టైం అసిస్టెంట్ ప్రొఫెసర్లు చేస్తున్న



నిరవధిక సమ్మె ఆరవ రోజుకు చేరుకుంది.నిరవధిక సమ్మెలో భాగంగా అధ్యాపకులు ఆదివారం ఒంటి కాలుపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు.సమాజానికి విజ్ఞాన కేంద్రాలు యూనివర్సిటీలు,అందులో బోధిస్తున్న కాంట్రాక్ట్ , పార్ట్ టైం అసిస్టెంట్ ప్రొఫెసర్లను వెంటనే క్రమబద్ధీకరించి వారికి ఉద్యోగ భద్రతను కల్పించాలని వారు కోరారు. ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా కాంగ్రెస్ పార్టీ మాట నిలుపుకోవాలని ఒప్పంద అధ్యాపకలు కోరుతూ సీఎం రేవంత్ రెడ్డి త్వరగా ఈ విషయంలో స్పందించాలని డిమాండ్ చేశారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలివెళ్లిన పార్టీ శ్రేణులు

*కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:*

కరీంనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి రజతోత్సవ సభకు భారీ ర్యాలీగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్



బయలుదేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూపండుగ వాతావరణం లాగా సభకు తరలి వెళ్తున్నామని అన్నారు.ప్రజలు స్వచ్ఛందంగా వస్తున్నారని,తెలంగాణ ఇంటి పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని తెలిపారు.కరీంనగర్ నియోజకవర్గం నుండి సుమారు 200 బస్సులలో ప్రజలు జాతర లాగా సభకు తరలివస్తున్నారని తెలిపారు. అంతకుముందు చింతకుంట లోని జిల్లా పార్టీ కార్యాలయంలో, జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు, నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ తో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు.అనంతరం బొమ్మకల్ చౌరస్తాలో పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు.

## ప్రజా పన్నుల సొమ్ము ప్రభుత్వానికి జమ చేయని కార్యదర్శి ?

*చిగురుమామిడి, ప్రభాత వార్త :*

చిగురుమామిడి మండలం లోని ఓ ప్రముఖ గ్రామం లో అక్టోబర్ 2024 లో 29రోజుల పాటు ఇంచార్జి పంచాయతీ కార్యదర్శిగా పనిచేసి ప్రజా పన్నులైన ఇంటి పన్ను, నల్లా పన్నులు, నిర్మాణ అనుమతి పన్నుల అమౌంట్ 18,800 రూపాయలు వసూలు చేసుకొని స్వంతానికి వాడుకున్నట్లు తెలిసింది. ప్రభుత్వ ఖాతా ట్రెజరీ లో జమ చేయవల్సిన సదరు పంచాయతీ కార్యదర్శి ఆరు నెలలైనా, నేటి వరకు కూడా జమ చేయకపోవడంతో ప్రస్తుతం విధి నిర్వహణలో ఉన్న పంచాయతీ కార్యదర్శి ప్రభాత వార్త తో బాధను వ్యక్తం చేస్తున్నారు. ఇంచార్జి బాధ్యత నుండి తొలగినప్పుడు వీధిలో ఉన్న కార్యదర్శికి సదరు అమౌంట్ అప్పగించకపోవడం గమనార్హం. ఇంత తతంగం జరుగుతున్నా మండల పరిషత్ ఉన్నత అధికారులు ఏం చేస్తున్నట్లు అని సదరు గ్రామానికి చెందిన గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా స్వంతానికి వాడుకున్న ప్రజా సొమ్మును సదరు పంచాయతీ కార్యదర్శి నుండి రికవరీ చేయించి, శాఖా పర చర్యలు తీసుకోవాలని ఆ గ్రామ ప్రజలు కోరుతున్నట్లు తెలుస్తోంది.

## చలో వరంగల్ సభకు తరలి వెళ్లిన బిఆర్ఎస్ శ్రేణులు..

*మానకొండూర్, ప్రభాతవార్త:*



బిఆర్ఎస్ రజతోత్సవ సభకు మండల పార్టీ అధ్యక్షుడు శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని ప్రతి గ్రామం నుండి బిఆర్ఎస్ శ్రేణులు పలు వాహనాలలో సభకు ఉత్సాహంగా తరలి వెళ్ళినారు. పార్టీ ఆదేశాల మేరకు గ్రామాలలో గులాబీ జెండా ఎగరవేసి సభకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సుగుణాకర్, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు, బిఆర్ఎస్ శ్రేణులు వెళ్ళినారు.

## ప్రభాత వార్త కథనానికి స్పందన

**జీపి నర్సరీ నుండి తొలగించిన బతుకమ్మ చీరలు**

*చిగురుమామిడి, ప్రభాత వార్త :*



చిగురుమామిడి మండలం సీతారాంపూర్ గ్రామంలో నర్సరీ పెంపక నిర్వహణ నిమిత్తం ప్రభుత్వం పంచిన బతుకమ్మ చీరలను మొక్కలపై నీడ కోసం వాడుకున్న వైనం పై శనివారం రోజున వార్త దిన పత్రికలో వచ్చిన “జీపి నర్సరీ కి రక్షణగా బతుకమ్మ చీరలు “ అనే శీర్షిక కథనానికి స్పందించిన అధికారులు వెంటనే నర్సరీ నుండి బతుకమ్మ చీరలను తొలగించారు. ఈ విషయంపై ప్రజలకు పంచవల్సిన బతుకమ్మ చీరలను జీపి నర్సరీకి ఎలా ఉపయోగిస్తారని ప్రశ్నించిన గ్రామ మాజీ ఉప సర్పంచ్ మహంకాళి కొమురయ్య పై సీతారాంపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. నా అనుమతి లేకుండా నర్సరీ లోకి ఎలా ప్రవేశించారనే అక్కసుతో సదరు కొమురయ్య పై పోలీస్ ఫిర్యాదు చేసినట్లుగా తెలుస్తోంది. నర్సరీ కోసం బతుకమ్మ చీరలను వాడుకున్న సమాచారాన్ని విలేకరులకు తెలపటానికి మాత్రమే తాను అక్కడికి వెళ్ళానని, నేను అక్కడికి వెళ్లేసరికి నర్సరీ తాళం తీసి ఉన్నదని, అట్టి నర్సరీ లో సుమారు 20 మంది వరకు ఏదో విందు ప్రోగ్రాం చేసుకుంటున్నారని కొమురయ్య అంటున్నాడు. నిత్యం ప్రజా సమస్యలపై స్పందించే నా పై కావాలనే కక్ష య్య పూర్వకంగా పోలీస్ ఫిర్యాదు చేసిన పంచాయతీ కార్యదర్శి పై కలెక్టర్, జిల్లా పంచాయితీ అధికారికి సోమవారం రోజున ఫిర్యాదు చేస్తున్నట్లు వారు తెలిపారు.

## ఏఐసీసీ సెక్రెటరీని కలిసిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

*కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:*

కరీంనగర్ కు వచ్చిన తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్,ఎఐసిసి కార్యదర్శి పి. విశ్వనాథ్ ను, కాంగ్రెస్ నాయకుడు అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి, పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.






## యశోద హాస్పిటల్ లో అధునాతన శస్త్ర చికిత్స

*కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:*

గతంలో బైపాస్ సర్జరికి నిరాకరించబడిన హైరిస్క్ రోగిని కాంప్లెక్స్ కరోనరీ స్టెంటింగ్ కాపాడిందనీ, సోమాజిగూడ యశోద హాస్పిటల్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ డాక్టర్జగదీష్ మాదిరెడ్డి తెలిపారు.ఆదివారం



కరీంనగర్ యశోద హాస్పిటల్ లో ప్రెస్ మీట్ నిర్వహించి మాట్లాడారు..సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో,కరీంనగర్ కి చెందిన ఒక వృద్ధ మహిళపై హైరిస్క్ కరోనరీ స్టెంటింగ్ ప్రక్రియ విజయవంతంగా జరిగిందన్నారు.ఆమె గతంలో వృద్ధాప్యం, దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధి కారణంగా బైపాస్ సర్జరీకి అనర్హురాలిగా భావించబడిందన్నారు.రోగికి విస్తృతమైన కాల్సిఫైడ్ కరోనరీ ఆర్టరీ వ్యాధి ఉన్నట్లు నిర్ధారణ అయిందనీ,రెండవ అభిప్రాయం కోసం తన దగ్గరికి వచ్చినట్లు తెలిపారు.ఈ సంక్లిష్ట కేసును నిర్వహించడానికి కాల్షియంను విచ్చిన్నం చేయడానికి ఆర్బిటల్ అథెరెక్టమీని ఉపయోగించారనీ స్టెంట్ పరిమాణాన్ని ఖచ్చితంగా నిర్ణయించడానికి, స్టెంట్ సరిగ్గా ఉంచబడిందో లేదో తనిఖీ చేయడానికి ఆప్టికల్ కోహెరెన్స్ టోమోగ్రఫీని ఉపయోగించినట్లు వివరించారు.తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా దేశవ్యాప్తంగా హైరిస్క్ కార్డియాక్ కేసులకు యశోద హాస్పిటల్ రిఫెరల్ సెంటరీగా పనిచేస్తోందన్నారు.ప్రెస్ మీట్ లో యశోద హాస్పిటల్ డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు....

## మాజీ మంత్రి సత్య నారాయణ రావు వర్ధంతి

*కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:*

కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు



చేసిన మాజీ మంత్రి ఎం. సత్యనారాయణ రావు వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్, మానకొండూర్ శాసనసభ్యుడు కవ్వంపల్లి సత్యనారాయణ,అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి , సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# భూభారతితో తీరనున్న భూసమస్యలు

## ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి,ఎమ్మెల్సీ శంకర్ నాయక్‌జిల్లా కలెక్టర్ ఈలా త్రిపాఠి

*.మాడుగులపల్లి, ఏప్రిల్ 27ప్రభాత వార్త*



సాగులో ఉన్న ప్రతి రైతుకు భూమిపై హక్కు కల్పించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జై వీర్ రెడ్డి అన్నారు . ఆదివారం మాడుగుల పల్లి మండలం లో భూభారతి చట్టం( భూమి హక్కుల చట్టం 2025) పై రైతులకు అవగాహన కల్పించేందుకు ఉద్దేశించి నిర్వహించిన కార్యక్రమం లో ఎమ్మెల్సీ శంకర్ నాయక్. జిల్లా కలెక్టర్ ఈలా త్రిపాఠి తో కలిసి అవగాహన సదస్సుకు హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ధరణిలో ఉన్న భూ సమస్యలన్నింటిని గమనించి ధరణిని పక్కనపెట్టి, ధరణిస్తానంలో కొత్త చట్టాన్ని తీసుకురావాలని భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని, తమ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని నిరూపించుకుందని అన్నారు.ధరణిలో అనేక లోటుపాట్లు ఉన్న దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం కొత్త చట్టం తీసుకురావాలన్న ఉద్దేశంతో పలువురు మేధావులు, రైతులు, రైతు సంఘాలు అందరితో చర్చించి ముందుగా కొన్ని మండలాలను పైలట్ మండలాలుగా తీసుకున్నదని, అందులో నల్గొండ జిల్లాలోని తిరుమలగిరి సాగర్, ఉండేవని ,అయితె అన్ని రకాల భూ సమస్యలు ఉన్నందున తిరుమల గిరిసాగర్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు మండలం గా తీసుకున్నట్లు తెలిపారు. సాగులో ఉన్న రైతుకి, కబ్జాలో ఉన్న వారికి పట్టా ఇవ్వాలన్న ఉద్దేశంతోనే భూ భారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని తెలిపారు.శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్ మాట్లాడుతూ ధరణి స్థానంలో తీసుకువచ్చిన భూ భారతి చట్టం రైతులకు అన్ని రకాల మేలు కలిగిస్తుందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ధరణిలో లేని అనేక వెసులుబాట్లు భూ భారతిలో ఉన్నాయని, భూముల వివరాలన్నింటినీ భూ భారతి లో ఆన్లైన్లో ఉంచే వ్యవస్థ ఉందని తెలిపారు. వై వాటా వివాదాలలో భాగంగా చుట్టూ పక్కల ఉన్న భూములన్నింటిని సర్వే చేసే అవకాశం భూ భారతిలో ఉందని ,అలాగే సంవత్సరంలో రికార్డులను సవరణ చేసే అవకాశం సైతం భూ భారతి కల్పిస్తుందని, ధరణిలో అప్పీల్ వ్యవస్థకు అవకాశం లేకుండెదని, అంతేకాక అనుభవ దారుకి ప్రాధాన్యత లేదని, భూభారతిలో కిందిస్థాయిలో న్యాయం జరగకపోతే పై స్థాయిలో అప్పీలు చేసుకోవచ్చని ,అంతేకాక భూ భారతి చట్టంలో అనుభవదారుకు ప్రాధాన్యత ఉంటుందని ఆమె వెల్లడించారు. రిజిస్ట్రేషన్ ,మ్యుటేషన్ తదితర వాటికి భూ భారతి చట్టంలో రైతు ఎలాంటి ఫీజులు చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపారు. భూమి కొనుగోలు చేసిన 30 రోజులలో మ్యుటిషన్ కాకపోతే 31వ రోజు ఆటోమేటిక్ గా మ్యుటేషన్ అవుతుందన్నారు. రికార్డులను సరి చేసె అధికారంఆర్డీవో కు ఉందని తెలిపారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న రెవెన్యూ గ్రామ పరిధిలో భూముల వివరాలన్నింటినీ రైతులందరికీ కనిపించే విధంగా ప్రదర్శించడం జరుగుతుందని, వీటి ద్వారా ఏవైనా సవరణలకు దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు తమ ప్రదర్శన ద్వారా భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించారు .జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, తహసిల్దార్ సురేష్ కుమార్, ఎంపిడీఓ తిరుమల స్వామి, ఎ ఓ శివరాం, ఎ పి ఎం చంద్ర శేఖర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రేణుక, వివిధ శాఖ అధికారులు, కాంగ్రెస్ నాయకులు టీ పి సి సి రాష్ట్ర కార్యదర్శి కొండేటి మల్లయ్య, మండల పార్టీ అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి, మాజీ జెడ్ పి టీ సి పుల్లెం ల సైదులు, పుల్లెం ల నర్సింహా, జి పి ఆర్, కాంగ్రెస్ నాయకులు చింత కాయల సతీష్, చిట్యాల యల్లయ్య, కళ్ల శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు మహిళా సంఘం సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*.మాడుగులపల్లి, ఏప్రిల్ 27ప్రభాత వార్త*

మండలంలోని, పాములపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో,



20042005 సంవత్సరం లో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు తిరిగి 20 సంవత్సరాల తరువాత వారు చదువుకున్న పాఠశాలలో కలసుకొని, వారి వారి, తీపి చేదు జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఆత్మీయ పలకరింపు లతో, వారికి విద్య నెర్పిన గురువులను సన్మానించుకున్నట్లు తెలిపారు.

# చౌటుప్పల్‌లో అకాల వర్షాలకు అపార నష్టం

*చౌటుప్పల్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండలంలో ఆదివారం ఉదయం కురిసిన అకాల వర్షానికి అపార నష్టం సంభవించింది. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను విక్రయించుకునేందుకు మార్కెట్ యార్డుకు తీసుకువచ్చిన తరుణంలో వరుణుడి తాకిడికి రైతులు బలయ్యారు. మార్కెట్ యార్డులో సరిపడ తార్పాల్స్ లేకపోవడం, రైతులు శనివారం ఆరబోసిన ధాన్యంను కుప్ప చేయకుండా వెళ్లిపోయారు. ఆదివారం ఉదయం వచ్చే సరికే వర్షం కురియడంతో రేకుల షెడ్ పైనుంచి వచ్చిన వర్షపు నీటితో వరదలుగా మారి ఒంపులో ఆరబోయిసి వరి ధాన్యం కొట్టుకపోయింది. అకాల వర్షాలకు మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రంకు వచ్చిన సుమారు 20 బస్తాల ధాన్యం వర్షపు నీటిలో కొట్టుకపోయిందని చిన్నకొండూరుకు చెందిన పలువురు రైతులు తెలిపారు. అదే విధంగా వలిగొండ రోడ్డులో ఓ తాటిచెట్టుపై పిడుగు పడి దగ్ధమైంది. తడిసిన ధాన్యంను ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.



# షో రూమ్స్ ఏర్పాటుతో యువతకు ఉపాధి

## మాజీ మున్సిపల్ చైర్మన్ భార్గవ్

*మిర్యాలగూడ. ఏప్రిల్ 27 ప్రభాతవార్త*

మిర్యాలగూడ మున్సిపల్ కేంద్రంతో పాటు శివారు ప్రాంతాల్లో కార్లు, బైక్స్, కోత మిషన్ల రిపేర్ సెంటర్లతో పాటు అన్ని రకాల వాహన షోరూమ్స్ ఏర్పాటుతో ఈ ప్రాంత యువతకు ఉపాధి లభిస్తోందని మిర్యాలగూడ మాజీ మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్ అన్నారు. మిర్యాలగూడ పట్టణం లోని హనుమాన్ పేట సమీపంలో రాయల్ ఎన్ ఫీల్డ్(ప్రో రైడర్స్) షో రూమ్ లో శనివారం రాత్రి రాయల్ ఎన్ ఫీల్డ్ కంపెనీకి చెందిన లండన్ రెడ్, రియో వైట్ 350 సీసీ కలిగిన నూతన వాహనాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ ప్రాంత యువతకు ఉపాధి అందిస్తున్న షోరూమ్స్ ఏర్పాటును, నిర్వహణ తీరును ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. వాహన వినియోగదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ సురక్షి తంగా గమ్యానికి చేరుకోవాలని కోరారు. రాయల్ ఎన్ ఫీల్డ్ ప్రో రైడర్స్ బ్రాంచ్ యజమాన్యం మహమ్మద్



సలీం అమీన్, అడుసుమల్లి తేజ ఆధ్వర్యంలో నడుస్తున్న ఇక్కడి రాయల్ ఎన్ ఫీల్డ్ షో రూంలో 10 మంది ఉపాధి పొందుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాయల్ ఎన్ ఫీల్డ్ ప్రో రైడర్స్ బ్రాంచ్ ఆపరేషన్ హెడ్ సయ్యద్ ఫయాజ్, సేల్స్ మేనేజర్ శివప్రసాద్ ఉన్నారు.

# సంక్షేమ పథకాల అమలుపై విస్తృత ప్రచారం కల్పించాలి

*కాంగ్రెస్ మిర్యాలగూడ. ఏప్రిల్ 27 ప్రభాతవార్త*

ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాహితమే లక్ష్యంగా ప్రజా సంక్షేమం కొరకు పాటు అందిస్తున్న ప్రజా పాలనలో అమలు చేస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం కల్పించాలని పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరు బాలు, పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి లు అన్నారు. ఆదివారం చిలుకూరి బాలు నివాసంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీల అమలులో భాగంగా ఆరు గ్యారెంటీ అమలు తో పాటు రైతు రుణమాఫీ, కింటాకు 500 రూపాయల బోనస్, గృహలక్ష్మి అమలు, ప్రభుత్వ చౌక ధరల దుకాణాలద్వారా సన్న బియ్యం పంపిణీ, నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలలో భాగంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు తెలియజేయాలన్నారు. అందులో భాగంగానే మిర్యాలగూడ నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుతో పాటు, స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ ) ఆధ్వర్యంలో నియోజకవర్గ అభివృద్ధి చేపట్టిన పలు కార్యక్రమాలపై పాటల రూపంలో ప్రముఖ గాయని మంగ్లీ ఆధ్వర్యంలో వచ్చే నెల నాలుగున" సౌండ్స్ ఆఫ్ మంగ్లీ లైవ్ ఇన్ కాన్సెప్ట్ " కార్యక్రమాన్ని నిర్వహించనున్న ట్లు తెలిపారు. దానికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొది ల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ బెజ్జం సాయి, మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, కొమ్ము శ్రీనివాస్, ఆలగడప గిరి, యాదగిరి, రవినాయక్, జావేద్ వార్డు ఇన్చార్జిలు పాతూరి ప్రసాద్, చల్లా వెంకన్న , అబ్దుల్లా, సోమ గాని శీను, ఉబ్బపల్లి కాశయ్య, ఆరిఫ్, ఆంగోతు చక్రి నాయక్, నాగరాజు, సామాజిక మాధ్యమం కన్వీనర్ పాతూరి శరత్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు అజార్, పట్టణ అధ్యక్షులు పర్వేజ్ ఖాన్,సతీష్, బలరామకృష్ణ గౌడ్ తదితరులున్నారు.



# ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించాలి

ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)

తొలి తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిరక్ష ్యం వహించడం తగదని ఎన్నికల మ్యానిఫెస్టోలో ఉద్యమకారులకు ఇచ్చిన అన్ని హామీలు వెంటనే అమలు చేయాలని 1969 తొలి తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షులు బొమ్మిడి లక్షి ్మనారాయణ అన్నారు. శనివారం స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద 1983 తొలి తెలంగాణ ఉద్యమకారులతో నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలతో పాటు వారికి గౌరవ పెన్షన్, ఇండ్ల స్థలాలు, ఉచిత వైద్య సదుపాయంతో పాటు ఉచిత బస్ సౌకర్యాన్ని కల్పించాలన్నారు. ఇప్పటికే చాలా మంది ఉద్యమకారులు ప్రాణలొదిలారని మిగిలిన 3,750మంది ఉద్యమకారులతో కలసి రాష్ట్ర అధ్యక్షులు చక్రహరి రామరాజు ఆధ్వర్యంలో గన్ పార్క్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించకుంటే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాల్సి వస్తుందన్నారు. ఈ



కార్యక్రమంలో తొలి తెలంగాణ ఉద్యమకారులు దేవత్ కిషన్ నాయక్, కక్కిరేణి వెంకన్న, వున్నం సత్యనారాయణ, హజారి రంగయ్య, కొల్లూరి రామారావు, బందు రుద్రమ్మ, చిత్రం భద్రమ్మ, బత్తుల మల్లమ్మ, ఓరుగంటి రాచమ్మ, నర్సి ంహ్మారావు, మున్నిబీ, జగిని దయానంద్, దుబ్బాక నర్సి ంహ్మారెడ్డి, మంగతాయారు. ఆదిలక్షి ్మ, కుంట్ల నాగిరెడ్డి, శశిరేఖ, కన్యాకుమారి, పాలవరపు వెంకటేశ్వర్లు, అల్లుబెల్లి వెంకటరెడ్డి,

## ధాన్యం తరలింపులో జాప్యం చేయవద్దు

ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)



మోడల్ స్కూల్స్లో ఆరవ తరగతిలో అడ్మిషన్ల లో భాగంగా నిర్వహించిన ప్రవేశ పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తెలిపారు. ఆదివారం సూర్యాపేట మండలం ఇమంపేట మోడల్ పాఠశాలలో నిర్వహిస్తున్న ప్రవేశ పరీక్షను జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి సమస్య తలెత్తకుండా పారదర్శకంగా మోడల్ పాఠశాల ప్రవేశాలను నిర్వహించాలని ఈ సందర్భంగా తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం వెంటనే మిల్లులకు తరలించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు పేర్కొన్నారు. ఆదివారం సూర్యాపేట మండలంలోని ఇమాంపేట ఐ కే పి కొనుగోలు కేంద్రాన్ని, కుడకుడ మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇమంపేట కొనుగోలు కేంద్రం నుండి ఇప్పటివరకు 3150 క్వింటాల ధాన్యం, కుడకుడ కొనుగోలు కేంద్రం నుండి 5518 క్వింటాల ధాన్యం తరలించడం జరిగిందని తెలిపారు. రైతులు తాలు లేకుండా తూర్పాల పోసి శుభ్రమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకి తీసుకోనిరావాలని తేమ శాతం 17రాగానే సీరియల్ ప్రకారం కాంట వేసి మిల్లులకు తరలించాలని నిర్వాహకులనకు సూచించారు. ఆకస్మిక వర్షాలు పడుతున్నందున వడ్లు తడవకుండా టార్పాలిన్ పట్టాలు అందుబాటులో ఉంచుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. పెన్ పహాడ్ మండలంలోని వెంకట సాయి రైస్ ఇండస్ట్రీస్, సూర్యాపేట లోని నాగార్జున రైస్ ఇండస్ట్రీస్ లను కలెక్టర్ పి రాంబాబు సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దాన్యం పెండింగ్ పెట్టకుండా వెంటనే దిగుమతి చేసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంఘబంధం అధ్యక్షురాలు నాగమణి, సెంటర్ ఇన్చార్జిలు పద్మ, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

# ఊరూరా రెపరెపలాడిన బిఆర్ఎస్ పార్టీ జెండాలు

.నూతనకల్.. ఏప్రిల్ 27 ప్రభాతవార్త..

మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు పార్టీ జెండాను ఎగరవేసి కేకులను కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసి, భారీగా ర్యాలీలు నిర్వహించారు. అనంతరం ఎల్కతుర్తిలో జరుగుతున్న రజతోత్సవ మహాసభకు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మరొకసారి భారి మార్పులు తీసుకురావడానికి ఈ రజతోత్సవ మహాసభ మాంది పలుకుతుందని అన్నారు. మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉండడానికి ప్రతికూరించే సభగా ఈ సభను తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ గుర్తుంచుకునేలా ఈ సభ నిర్వహించబడుతుందని వారు తెలిపారు. ఈ సభకు తరలి వెళ్లిన వారిలో మండల పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిలు గౌడ్, నాయకులు గాడు దుల రజిత లింగరాజు యాదవ్, మందడి సోమిరెడ్డి, చూడి లింగారెడ్డి, కొచ్చర్ల బాబు, గుగులోతు



నర్సి ంగ్ నాయక్, మహేశ్వరం మల్లికార్జున్, రేసు వెంకటేశ్వర్లు, కనకటి మహేష్ గౌడ్, బత్తుల విద్యాసాగర్, బత్తుల విజయ్, మూరగుండ్ల సైదులు, ఉప్పుల వీరు యాదవ్, వీరమల్ల యాదగిరి, కోటేష్, బిక్కి బుచ్చయ్య గౌడ్, పులుసు లింగ మల్లయ్య, ఆయా గ్రామాల బిఆర్ఎస్ పార్టీ పెద్దలు, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలి

నూతనకల్.. ఏప్రిల్ 27 ప్రభాత వార్త.

.రైతులు ాణ్యమైన, తేమ శాతం కలిగిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని పిఏసిఎస్ చైర్పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ ఆదేశానుసారం పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఓ సమ్మిటి వెంకన్న, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు ఉప్పుల పాపయ్య, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బంటు బద్రి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కారింగుల ఏకసాయిలు, మాజీ సర్పంచ్ గోరుగంటి ఉషారామకిషన్ రావు, గ్రామ శాఖ అధ్యక్షులు మద్ది లింగయ్య, మాజీ ఎంపీపీ నూకబత్తిని జానయ్య, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు తిరుమల ప, ఇందిరమ్మ కమిటీ మెంబర్లు ఆకుల శ్రీను, కొరివి గంగయ్య, మాదాను సురేష్, మన్యం లింగయ్య, యువజన నాయకులు దేశపు ఎల్లయ్య, లింగంపల్లి సోషల్ మీడియా సద్గుణ చారి, రైతు సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వరంగల్ సభకు బయలుదేరి వెళ్లిన బిఆర్ఎస్ నాయకులు

తిరుమలగిరి ఏప్రిల్ 27 ప్రభాతవార్త.



బిఆర్ఎస్ పార్టీ 25వ రజతోత్సవ భారీ బహిరంగ సభ వరంగల్ కు బయలుదేరిన తాటిఎ ాముల బిఆర్ఎస్ పార్టీ నాయ ుకులు బయలుదేరి వెళ్లారు వెళ్లిన వారిలో .కోటగిరి నరేష్, కారుపోతుల అం జయ్య, ఎర్ర శ్రీను, నాయిని మల్ల య్య, అయిల ఉపెందర్, దయా యాదవ్, నాయిని ఉపేందర్, పెరుమాండ్ల పురుషోత్తం, ఎర్ర సుధాకర్, యామగని అవిలయ్య, భాషపాక స్వామీ తదితరులు ఉన్నారు.

## అమావాస్య తిథి సందర్బంగాఅన్నదానం

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

అమావాస్య తిథి సందర్భంగా సూర్యాపేట పట్టణం లోని ఏరియా ఆసుపత్రిలో ఆదివారం అన్నదానం చేశారు. మహాలక్షి ్మ క్యాటరింగ్



యజమాని మాశెట్టి నరేష్ తండ్రి మాశెట్టి నాగయ్య, తాత దారం రామయ్య ల జ్ఞాపకార్థం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ గురుస్వాములు పరశురామ అవార్డు గ్రహీత రంగు ముత్యంరాజు గౌడ్ , భూపతి శ్రీనివాస్ గౌడ్ లు మాట్లాడుతూ అన్ని దానం లకన్నా అన్నదానం మిన్న అని అన్నారు. అన్నదానం చేయడం మూలంగా అన్నపూర్ణ దేవి, అన్నదాన ప్రభువు అయినా అయ్యప్ప స్వామి అనుగ్రహం లభిస్తుందని అన్నారు. పుట్టినరోజు, పెళ్లిరోజు, అమావాస్య తిదులలో సమాజంలోని ప్రతి ఒక్కరు సేవా భావనతో పనిచేయాలని, నిరాశ్రయులను చేరా దీసి తమకు తోచిన సహాయం చేయాలనీ అప్పుడే భగవంతుడి అనుగ్రహం లభిస్తుందన్నారు. అయ్యప్ప స్వామి భక్తులు , ఇతరులు ఎవరైనా ఈ కార్యక్రమం లో భాగస్వామ్యం కావచ్చు అన్నారు. ఈ కార్యక్రమం లో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మాప్రచార సభ జిల్లా కోశాధికారి మాశెట్టి నరేష్, జిల్లా కమిటీ సభ్యులు, మొరిశెట్టి సత్య నారాయణ, వెంకటేష్, ధర్మ, తదితరులు పాల్గొన్నారు.

## పహల్గాం ఉగ్రదాడి అమానవీయం

తిరుమలగిరి ఏప్రిల్ 27 ప్రభాతవార్త.

జమ్ము కాశ్మీర్ పహల్గాం యాత్రికులపై ఉగ్రవాదులు జరిగిన పాశవిక, పైశాచిక దాడి మరణహోమం అమానవీయమని, ఈ దాడి ని భారత కమ్యూనిస్టు పార్టీ ఖండిస్తుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఎ్నల్లల యాదగిరి అన్నారు. ఉగ్ర దాడిలో మృతి చెందిన వారికి నివాళులర్పిస్తూ గ్రామంలో నిరసన వ్యక్తం చేస్తూ కొవ్వొత్తులు వెలిగించి మోనం పాటించారు. అనాగరిక చర్య, ఉగ్రవాదులు కేవలం హిందువుల లక్ష ్యంగా చేసుకొని కాల్చి చంపడం దేశంలో మతసామరస్యాన్ని దెబ్బతీసేందుకేనని స్పష్టమవుతుందని ఇది ముమ్మాటికి పిరికిపంద చర్య అని స్పష్టం చేశారు. ఈ దాడిలో కొంతమంది పరిస్థితి విషమంగా ఉందని మరి కొంతమందికి తీవ్ర గాయాలయాన్ని ఆవేదన వ్యక్తం చేశారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగి వసుదైక కుటుంబ భావన కలిగిన భారతదేశంలో ఇటువంటి విద్వేష విభజన రాజకీయాలను దేశం ఏనాటికి అంగీకరించదని అన్నారు. పర్యటకులపై జరిగిన ఉన్మాద చర్యలకు వ్యతిరేకంగా బాధిత కుటుంబాలకు అండగా దేశ ప్రజలకు నిలబడాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం బాధ్యత కుటుంబాలకు అన్ని రకాలుగా సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తిపిరాల శ్రీకాంత్ , మండల కార్యదర్శి ఎస్ డి ఫయాజ్ మియా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ఎగ్బాల్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ఎల్లముల కొమురెల్లి, రైతు సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు కనుక అశోక్, జంపాల శ్రీను, సుంచు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా ఆకుల సురేష్

చొప్పదండి ప్రభాతవార్త,



మండల పరిధిలోనికొలిమికుంట గ్రామానికి చెందిన ఆకుల సురేష్ ను కరీంనగర్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులుగా జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ ఆదేశాల మేరకు బీసీ సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్ నియామకం చేసిఉత్తర్వులు జారీ చేశారు ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం కోసం కృషి చేయాలని సూచించారు తనపై నమ్మకంతో నియమించిన జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎన్నం ప్రకాష్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు కు నియామకానికి సహకరించిన గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ బీసీ సంఘ సభ్యులు దొంగలి శ్రీధర్ మాచర్ల అంజయ్య కిరణ్ కృతజ్ఞతలు తెలియజేశారు అనంతరం ఆకుల సురేష్ మాట్లాడుతూ బిసి సంక్షేమ సంఘం లక్ష్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తానని బీసీల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని ప్రభుత్వం బీసీలకు అమలు చేస్తున్న వివిధ పథకాల గురించి తెలియజేస్తూ బీసీ హక్కుల గురించి అవగాహన కలగజేస్తానని తెలిపారు

## వడదెబ్బ తో గుర్తుతెలియని వృద్ధుని మృతి


చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణంలో వడదెబ్బ సోకి గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు వివరాల్లోకి వెళితే ఈనెల 25న చొప్పదండి పట్టణం లోని జ్యోతి నగర్లోని వేబ్రిడ్జి ఒకవ్యక్తి వడదెబ్బ తగిలి స్పృహతప్పి పడిపోయి ఉండగ స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా సంఘటన స్థలానికి చేరుకొని ఆ వ్యక్తీ ని పోలీసులు స్థానీకుల సహాయంతో108 లో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరిలించారు. ఆ వ్యక్తి చికిత్స పొందుతు ఈనెల 27 ఆదివారంరోజున మరణించినట్లు తెలిపారు ఫోటోలో కనిపిస్తున్న వ్యక్తిని ఎవరైన గుర్తుపట్టినట్లైతే 8712670766 ఫోన్ నంబర్ కి ఫోన్ చేసి సమాచారం అందించాలని చొప్పదండి ఎస్సై మామిడాల సురేందర్ కోరారు

## సాయి మహిళ సేవా సమితి ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణం

చొప్పదండి ప్రభాతవార్త,



మండల పరిధిలోనిగుమ్లాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాలయం దేవాలయ కమిటి ఆహ్వానమేరకు సాయి మహిళా సేవా సమితి ప్రధాన సభ్యులు దండె లావణ్య అధ్వర్యంలో 11సార్లు హనుమాన్ చాలీసా పారాయణం చేపట్టారు. ఆలయ కమిటి సభ్యులు, గ్రామ ప్రజలు ఇ ఆధ్యాత్మీక కార్యక్రమాన్ని తిలకిచారు. సేవా సమితి బృందం చాలా అద్భుతంగా పారాయణం చెశారని ఆలయ కమిటి అభినందించారు. మరోకసారి సేవా సమితి ఆహ్వానిస్తామని తప్పకుండా రావాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం షిర్డిసాయి భజనమండలి బృందం సంకీర్తనలు చేశారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు భజనమండలి సభ్యులు దండె లావణ్య, ధూస లావణ్య, స్వతంత్ర భారతి, దండె జమున, రమాదేవి, కావ్య, బ్రహ్మణపెల్లి లత, వెంగళ భారతి, కొత్తపెల్లి మంజుల, తిక్క అనూరాదదండె లింగన్న, దూస రాము, పూదరి లస్మయ్య, రాములు, కొక్కుల మునిందర్, మంచికట్ల మల్లేశం బత్తుల రవి ,బ్రహ్మణపెల్లి నారాజుచారీ తదితరులు పాల్గోన్నారు.

## రక్తదానం చేసిన బందారపు అజయ్ కుమార్

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి మండల పరిధిలోని రేవెల్లి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చొప్పదండి నియోజకవర్గం యువజన విభాగం ఇన్చార్జి బంధాల అజయ్ కుమార్ రక్తదానం ఈ మేరకుభారత రాష్ట్ర సమితి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రక్తదానం చేశారు . ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి అంటే తెలంగాణ ప్రజలకు ఇంట్లో పార్టీ లాగా భావిస్తారని కచ్చితంగా భవిష్యత్తులో కేసీఆర్ ముఖ్యమంత్రి చేయడమే లక్ష ్యంగా ముందుకు వెళ్తామని తెలిపారు

## ఘనంగా పాలూరి ప్రసాద్ జన్మదిన వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త,



భారత్ మినిడోర్ యూనియన్ సభ్యుల ఆధ్వర్యంలో యూనియన్ అధ్యక్షులు పాలూరి ప్రసాద్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు బాటసారూలకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు ఈకార్యక్రమంలో మాజీ అధ్యక్షులు చోక్కల లక్ష ్మణ్. క్యాషియర్ లంక రవి. ప్రధాన కార్యదర్శి పోగుల రమేష్. ఏ గొల్లపు రాజకుమార్. కొక్కుల కుమార్. చోక్కల రమేష్. అజయ్. ఎండి జాంగిర్. రవి. మన్మోహన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఆలయ గోవులకు గడ్డి కట్టల వితరణ

చొప్పదండి ప్రభాతవార్త,



మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ముష్కె వెంకటరెడ్డి చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో ఉన్న గోవులకు గడ్డి కట్టలను వితరణగా అందజేసి భక్తిని చాటుకున్నారు ఆలయ నిర్వహణలో 8 గోవులు ఉండడంతో ఆయన 51 కట్టలను వితరణగా అందజేశారు మరికొన్ని గడ్డి కట్టలను కూడా అతి త్వరలో విచారణగా అందజేస్తానని తెలిపారు ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమారులు ఆయనకు ఆశీర్వచనాలను అందజేశారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ మరిన్ని గడ్డి కట్టలు అవసరం ఉంటాయని పలువు రైతులు అందజేసి గోవులపై భక్తిని చాటుకోవాలని సూచించారు గోవులకు పశుగ్రాసంఅందజేసిన వారికి అన్ని రకాల మేలు జరుగుతుందని తెలిపారు

## గట్టుప్పల్‌లో గావ్ చలో.. బస్తీ చలో కార్యక్రమం విజయవంతం

**గట్టుప్పల్,27ఏప్రిల్,ప్రభాతవార్త:** గట్టుప్పల్ మండలం శేరిగూడెంలో బిజెపి మండల అధ్యక్షుడు రావుల ఎల్లప్ప ఆధ్వర్యంలో గావ్ చలో..బస్తీ చలో కార్యక్రమం నిర్వహించారు.ప్రజల సమస్యలను తెలుసుకొని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను గ్రామస్తులకు వివరిస్తున్నామని ఎల్లప్ప తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల్లో బిజెపి అన్ని గ్రామాల్లో పోటీ చేస్తుందన్నారు. ఈ

# చొప్పదండి వార్త

## ఉగ్రదాడిని నిరసిస్తూ కోవత్తుల ప్రదర్శన

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఉగ్రదాడిని నిరసిస్తూ కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు హోలీ షాలోమ్ చర్చి నిర్వాహకులు బిషప్ డాక్టర్ గుండేటిశాంతి కుమార్ ఆధ్వర్యంలో ఈ ప్రదర్శన నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం అన్ని మతాల కలయిక ఉందని ఉగ్రవాదులు దాడి చేసి హతమార్చడం సరైనది కాదని అన్నారు ఉగ్రదాడులు జరిపిన కాల్పుల్లో మృతి చెందిన వారికి సంతాపం తెలిపారు. ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.

## మృతుని చావుకు కారణమైన వ్యక్తుల రిమాండ్

బోయినిపల్లి, ప్రభాత వార్త:

బోయినిపల్లి మండల కేంద్రానికి చెందిన సందరగిరి రాకేష్(24)అనే యువకుడు ఈనెల 22 న మండలంలోని మర్లపేట గ్రామ శివారులో అనుమానాస్పద పరిస్థితుల్లో మృతిచెందిన నేపథ్యంలో మృతుని తండ్రి సందరగిరి మల్లేశం ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేయడం జరిగిందని,మృతుని వద్ద లభ్యమైన మరణ వాంగ్మూలం ప్రకారం, నలుగురు వ్యక్తులు గూగుల్ షేర్ ద్వారా రాకేష్ వ్యక్తిగత ఫోటోలు పరస్పరం పంచుకోవడంతో పాటు, అవి బయట పెడతామని బెదిరించారని, ఫలితంగా మృతుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడని విచారణలో తేలింది. మృతుడు తన పరువు పోతుందని భయపడి మర్లపేట గ్రామ శివారులోని చెరువులో చెట్టుకు ఉరివేసుకొని ప్రాణాలు తీసుకున్నాడు. విచారణలో బోయినిపల్లి మండల కేంద్రానికి చెందిన నలుగురు యువకులు మృతుడి మృతికి కారణమని నిర్ధారణ కావడంతో,వారిని అదుపులోకి తీసుకొని విచారించి,ఆదివారం రిమాండ్‌కు పంపించడం జరిగిందని బోయినిపల్లి ఎస్సై పృథ్వీధర్ గౌడ్ వెల్లడించారు.

## హై రేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ కార్యక్రమం విజయవంతం

గట్టుప్పల్,27ఏప్రిల్,ప్రభాతవార్త:



హై రేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో ఎల్బీనగర్ ఇండోర్ స్టేడియంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గట్టుప్పల్ మండలానికి చెందిన విద్యార్థిని విద్యార్థులు, మాస్టర్ డి. నాగేష్ పాల్గొన్నారు. కార్యక్రమానికి హై రేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ చీఫ్ ఆర్గనైజర్ విటల్ మాస్టర్ నేతృత్వం వహించారు. ముఖ్య అతిథిగా ప్రముఖ సినీతార,ప్రజా కళ్యాణ సేవాకర్త సోనుసూద్ విచ్చేసి విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో సుమారు 2వేలమంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇది ప్రపంచ రికార్డుగా నమోదు చేయడం లక్ష్యంగా నిర్వహించబడింది.

## మన్ కీ బాత్ వీక్షించిన బిజెపి నాయకులు

కొనరావుపేట, ప్రభాతవార్త:



బిజెపి కొనరావుపేట మండల అధ్యక్షుడు మిర్యాల్‌కర్ బాలాజీ ఆధ్వర్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ మన్ కీ బాత్ 121వ ఎపిసోడ్‌ను మండలంలోని అజ్మీరా తండాలో బిజెపి నాయకులు ఆదివారం వీక్షించారు. దేశంలో జరుగుతున్న అభివృద్ధి, మొన్న జరిగిన కాశ్మీర్ సంఘటన గురించి ప్రధాని మాట్లాడారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్, కొనరావుపేట మండల ఇన్‌ఛార్జి కోల కృష్ణ స్వామి, మండల ఉపాధ్యక్షులు ఎర్ల సుధాకర్, అన్నబోయిన అభిషేక్, మాజీ సర్పంచ్ ప్రవీణ్, అజ్మీర తండా, బూత్ అధ్యక్షులు అజ్మీర వినోద్, బూక్యా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తండా బూత్ అధ్యక్షులు లయకవత్ దేవేందర్‌ను నియమించారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

కొనరావుపేట, ప్రభాతవార్త:



కొనరావుపేట మండలం సుద్దాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004-05 బ్యాచ్‌కు చెందిన పదవ తరగతి విద్యార్థినీ, విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. 20 సంవత్సరాల తర్వాత ఎక్కడెక్కడో స్థిరపడి ఉన్నవారంత ఒక చోట కలుసుకొని, ఆప్యాయంగా పలకరించుకుంటూ వారి జీవనస్థితిగతులను తెలుసుకొని రోజంతా ఆనందంగా గడిపారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ధర్మపురి-ప్రభాతవార్త:



ధర్మపురి పట్టణంలోని చైతన్య భారతి విద్యానికేతన్ పాఠశాలలో 2005 2006 సంవత్సరానికి సంబంధించిన ఎస్ఎస్సి మిత్ర బృందం ఆదివారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. గతంలో వారు చదువుకున్న పాఠశాలలో వారికి విద్య బోధన అందించిన ఉపాధ్యాయులతో కలుసుకొని విద్యార్థి దశలో ఉన్నప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.ప్రస్తుతం వారందరూ వివిధ రంగాలలో స్థిరపడగా, వారికి విద్యా బోధనలు అందించిన ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ వారిని సన్మానించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ఫౌండర్ , కరస్పాండెంట్ సంగనభట్ల రామకృష్ణయ్య ముఖ్య అతిథిగా హాజరవగా, 2005 2006 సంవత్సరంలో విద్య బోధించిన ఉపాధ్యాయులు శ్రీకాంత్, సతీష్, వంశీ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి చట్టం గురించి ఈనెల 29న అవగాహన సమావేశం

ధర్మపురి, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం గురించి ధర్మపురి పట్టణంలో ఈ నెల 29న సమావేశం నిర్వహించడం జరుగుతుందని స్థానిక తహసిల్దార్ కృష్ణ చైతన్య ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ లు ఇట్టి సమావేశానికి హాజరవుతారని తెలిపారు. స్థానిక శ్రీ లక్ష్మీ నరసింహా ఏసీ ఫంక్షన్ హాల్ లో మధ్యాహ్నం 1.30 గం.కు నిర్వహించనున్న సమావేశానికి రైతులు హాజరుకావాలని సూచించారు.

## కరాటే పోటీల్లో వరల్డ్ రికార్డ్ సాధించిన నందగిరి వాసులు

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని నందగిరి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గాజుల రాకేష్, అదే గ్రామానికి చెందిన విద్యార్థి గాజుల గౌతమేశ్వర్ సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో హైరేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు వారు నిర్వహించిన పోటీలో పాల్గొని వరల్డ్ రికార్డు సర్టిఫికెట్ ను సాధించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రశంస పత్రం అందుకున్న గాజుల రాకేష్, గౌతమేశ్వరులను మండల, గ్రామ నాయకులు అభినందించారు.

## పెహల్గాం మృతులకు నివాళి

గొల్లపల్లి,ప్రభాతవార్త :



కాశ్మీర్ లోని పహల్గాంలో హిందువులపై జరిగిన దృశ్చర్యను ఖండిస్తూ, గొల్లపల్లి మండలం లోని ఇస్రాజ్ పల్లి లో పెహల్గాం మృతులకు కొవ్వొత్తులతో ర్యాలీ తీసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువజన సంఘ సభ్యులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఈ దేశంలో తీవ్రవాదుల యొక్క దుశ్చర్యలు పెచ్చుమీరి పోతున్నాయని అది ఈ మధ్యకాలంలో హిందువులను టార్గెట్ చేసి, ఇలాంటి ఈ టెర్రరిస్ట్ యాక్టివిటీస్ జరుగుతున్నాయని కాబట్టి హిందువులంతా ఇకనైనా ఐకమత్యం కావాలని పిలుపునిచ్చారు అలాగే భారత ప్రభుత్వము ఎలాంటి మిలటరీ యాక్షన్ తీసుకున్న అందుకు యువత అంతా సంసిద్ధంగా ఉంటామని తెలియజేశారు. ఒకే చట్టం, ఒకే పౌరసత్వం, సిఎఎన్, యుసిసి అమలు చేయాలని ఇది ప్రతి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేసినట్లయితే అక్రమ చొరబాటుదారులను గుర్తించి వారి వారి దేశాలకు పంపించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాలకు చరమగీతం పాడాలని, జాతీయ భావన కలిగి ఉండి హిందువులంతా ఐకమత్యంతో ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బైరం నారాయణ,బత్తుల శ్రీనివాస్,ఎస్సత్యనారాయణ, ఎస్ కొమురయ్య,బి రాజిరెడ్డి,జి రవి, ఓ రవి, ఏ సత్తన్న తదితరులు పాల్గొన్నారు..

## నేడు ప్రజా వాణి రద్దు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల కలెక్టరేట్లో సోమవారం నాడు ఈనెల 28న నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ బీ. సత్య ప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు వినతులు ఇవ్వడానికి కలెక్టరేట్‌కు రావొద్దని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఆదేశముల ప్రకారం భూ భారతి అవగాహనా సదస్సులు జగిత్యాల జిల్లాలోని అన్ని మండలములో నిర్వహిస్తున్నందున అధికారులు భూ భారతి అవగాహన సదస్సులలో ఉన్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు

# వేములవాడ వార్త



## బీఆర్ఎస్ రజతోత్సవ సభకు భారీగా తరలిన నాయకులు

చందుర్తి ఏప్రిల్ 27 ప్రభాతవార్త:



వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో జరిగిన బీఆర్ఎస్ రజతో త్సవ బహిరంగ సభకు చందుర్తి మండలం నుంచి ఆదివారం పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు, ముందుగా గ్రామాల్లోని బిఆర్ఎస్ జెండాల ను ఆవిష్కరించారు, ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు ఎల్లయ్య, సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వచ్చే మూడేళ్లలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు, ఏ ఊరికి మళ్లీ కెసిఆర్ రావాలని కోరుకుంటున్నారని అన్నారు, మండలంలో 20 గ్రామాల నుండి బస్సుల్లో పెద్ద సంఖ్యలో నాయకులు తరలి వెళ్లారు, వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు వాహనాలను సమకూర్చి కార్యకర్తలను బహిరంగ సభకు తరలించారు, వరంగల్ సభ విజయవంతం కోసం 20 రోజుల నుండి చల్మెడ ప్రణాళిక రూపొందించి ముందుకు సాగారు, ఏది ఏమైనా ఓరుగల్లు సభతో బీ ఆర్ఎస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొంది.

## ఓదెల మల్లన్న సన్నిధిలో భక్తుల సందడి

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలం పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో భక్తుల సందడి నెలకొంది జాతర దినం ఆదివారం కావడంతో పలు జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారికి అభిషేకాలు అర్చనలు పట్నాలు బోనాలు పుట్టు వెంట్రుకలు కోడెను కట్టుట తోపాటు ఇతర మొక్కులను చెల్లించుకొని ప్రత్యేక పూజలు చేసినారు ఓదెల శ్రీ మల్లికార్జున స్వామిని కోరుకోగానే కొంగు బంగారం చేసే దేవుడు ఓదెల మల్లికార్జున స్వామి అని భక్తుల నమ్మకం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఆలయ ఈవో బి సదయ్య ఆలయ జూనియర్ అసిస్టెంట్ ముద్దసాని కుమారస్వామి తగు ఏర్పాట్లు చేశారు.

## ఘనంగా బిఆర్ఎస్ పార్టీ సంస్థాగత దినోత్సవం

ఇనుగుర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 27

తెలంగాణ రాష్ట్ర అవతరణకు బిఆర్ఎస్ పార్టీ స్థాపించి 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మండలం కేంద్రంతో పాటు పలు గ్రామాలలో ఆయా గ్రామాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఇనుగుర్తిలో బేతమల్ల చంద్రయ్య, చిన్న నాగారంలో మద్దెల సుధాకర్, చిన్న ముప్పారంలో నామాల మహేష్ పార్టీ జెండా వనతం చేసి సంస్థాగత దినోత్సవం ఘనంగా నిర్వహించారు అనంతరం వరంగల్ లో నిర్వహించే బిఆర్ఎస్ రజతోత్సవ సభకు భారీగా తరలి వెళ్లారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పార్టీ కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ట్రేడ్ యూనియన్ శిక్షణ తరగతులు

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖనిలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో యువ కార్మికులకు పలు సమస్యలపై అవగాహన కల్పించేలా ట్రేడ్ యూనియన్ శిక్షణ తరగతులను ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వక్తలుగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్, సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు తుమ్మల రాజారెడ్డి, మంద నరసింహారావు హాజరై కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ కార్మికులను సంస్థలో ఉన్న పలు సమస్యలపై చైతన్యవంతం చేయడమే కార్మిక సంఘాల లక్ష్యమని, కానీ నేడు కొన్ని కార్మిక సంఘాలు కార్మికులను చైతన్యవంతం కాకూడదని వ్యసనాలకు వైపు మళ్లిస్తూ తమ చుట్టూ తిప్పుకుంటూ పైరవీలతో పనులు అవుతాయనేలా చేయడంలో సఫలం అవుతున్నాయని అన్నారు. గతంలో రాజకీయ పార్టీలో కార్మిక సంఘాల నాయకులకు ప్రాధాన్యత ఇచ్చి పార్లమెంట్లో అవకాశం కల్పించే వారిని ఫలితంగా కార్మికులు అప్పటి వరకు సాధించుకున్న హక్కులను కాపాడుకోవడంలో సఫలమయ్యారని, నేడు కార్మికుల గురించి, కార్మిక సమస్యల గురించి ఎలాంటి అవగాహన లేక కార్మికులను పెట్టుబడిదారులకు కట్టు బానిసలుగా మార్చేలా చట్టాలు చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే బిజెపి ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి వచ్చాక కోవిడ్‌ను అడ్డుపెట్టుకొని కార్మికులకు విఘాతం కల్పించేలా భద్రత లేని మార్చారని తెలిపారు. బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ లేబర్ కోడుల వలన భవిష్యత్తులో కార్మికులకు సమ్మె చేసే హక్కు లేకుండా చేస్తున్నారని, ప్రభుత్వాల ఏర్పాటుకు లేని 51 శాతం ఓట్ల మెజారిటీ కార్మిక సంఘాల గుర్తింపుకు తీసుకు వస్తున్నారని, కార్మికుల భద్రతకు భంగం కలిగేలా హైర్ అండ్ ఫైర్ సిస్టంలో తీసుకువచ్చి తమ ఇష్టారేతిన పని నుండి తొలగించేలా కుట్రలు పన్నుతున్నారని, ఇంకా సంస్థ యొక్క లాభాలను ఎవరికి తెలియకుండా గోప్యంగా దాచిపెట్టాలని, పనిగంటలను పెంచి శ్రమ దోపిడికి గురి చేయడానికి చూస్తున్నారని, పూర్తిగా ఇటువంటిదారులకు మరింత లాభార్జన కలిగేలా కార్మిక వర్గాన్ని తలెత్తకుండా బానిసలుగా మార్చడానికి బిజెపి ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ అన్ని కార్మిక సంఘాలు మే 20న ఇచ్చిన సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ప్రతి అంశం పైన కార్మికులను చైతన్యవంతం చేయడంలో సిఐటియు ముందుంటున్నదని ఇప్పటికే యూనియన్‌లో అన్ని ఏరియాలో యువ కార్మికులు పెద్ద ఎత్తున చేరుతూ అవగాహన కల్పించుకుంటున్నారని, భవిష్యత్తులో యువ కార్మికులే అటు యూనియన్‌ను, సంస్థను కాపాడుకుంటూ ముందుకు పోవాల్సిన బాధ్యత ఉన్నదని అన్నారు. సింగరేణిలోనూ గెలిచిన సంఘాలు తమ వంతు బాధ్యతగా అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని కార్మికులను మరింత చైతన్యవంతం చేసేలా గేటు మీటింగ్లను నిర్వహించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్షులు ఆరెపల్లి రాజమౌళి, ఎస్.వెంకట్ స్వామిలతోపాటు బ్రాంచ్ సెక్రటరీలు మెండె శ్రీనివాస్, కుంట ప్రవీణ్, దొమ్మేటి కొమురయ్య, అల్లి రాజేందర్, గుల్ల బాలాజీ, కంపెటీ రాజయ్యతోపాటు పలు బ్రాంచ్ నాయకత్వాలు, పెద్ద ఎత్తున 200 మంది యువ కార్మికులు హాజరయ్యారు.

## మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం

ఇనుగుర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 27

మండలంలోని చిన్న నాగారం గ్రామంలో ఇటీవల వడదెబ్బతో మృతి చెందిన భత్తి పట్ల ఐలయ్య కుటుంబాన్ని గ్రామంలోని బిఆర్ఎస్ నాయకులు ఆదివారం పరామర్శించి వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అలాగే వారి కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యం కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు మద్దెల సుధాకర్, జిల్లా నాయకులు బండారి శ్రీనివాసరెడ్డి, మునిగంటి కుమార్,బైరు కొమురయ్య,బూఖ్యా లక్ష్మణ్, వడపల్లి సందీప్, ఉడుత అనిల్, అయినాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలి వెళ్ళిన పార్టీ శ్రేణులు

ప్రభాతవార్త-ఎలిగేడు:





ఆదివారం వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామ శాఖ అధ్యక్షులు పార్టీ జెండాను ఆవిష్కరించి సభకు తరలి వెళ్లారు టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డి మాజీ ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్రావు లు జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా టిఆర్ఎస్ గెలుపు ఖాయం అన్నారు ప్రజలు కేసీఆర్ పాలననే కోరుకుంటున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండయ్య బద్దం తిరుపతిరెడ్డి బాసంపెల్లి రాజేశం సతీష్ మారం కొమురయ్య బసంపల్లి వినోద్ నేతరి పోచయ్య కవ్వంపల్లి బాపయ్య సాయి లక్ష్మణులతో పాటు పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలి వెళ్లారు.

## నల్ల జెండాలతో నిరసన

గోదావరిఖని, ప్రభాతవార్త:




కర్రెగుట్ట ప్రాంతంలో కొనసాగుతున్న నరమేధాన్ని ఆపాలని, ఆదివాసి జాతిని హనం చేస్తున్న ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని గోదావరిఖనిలో పార్టీ పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నల్ల జెండాలతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఈ.నరేష్ మాట్లాడుతూ చత్తీస్‌ఘడ్ తెలంగాణ రాష్ట్ర సరిహద్దులో గల కర్రెగుట్ట గత నాలుగైదు రోజులుగా యుద్ధ క్షేత్రాన్ని తలపిస్తున్నదని, ఈ సరిహద్దు ప్రాంతంలో నివాసం ఉంటున్న ఆదివాసి, గిరిజనులు తమ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని భయానక వాతావరణంలో మగ్గిపోతున్నారని అన్నారు. కర్రెగుట్ట బేస్ క్యాంపులను వెంటనే ఎత్తివేయాలని, లేనియెడల దేశం జరుగు ఆందోళనలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ నిరసనలో జిల్లా నాయకులు ఎ.వెంకన్న, బి.అశోక్, చిలుక శంకర్, ఈదునూరి రామకృష్ణ, ఐ.రాజేశం, కొంగ్ర మొగిలి, గుండేటి మల్లేశం, బి.బుచ్చమ్మ,, ఈ.మంగ, ఎడ్ల రవికుమార్, బి.కొమరయ్య, ఎం.కాంతయ్య, ఎస్.ప్రసాద్, ఆర్.రాయమల్లు, వి.రాజనర్సు, ఓ.సుధాకర్, దుర్గం పోచయ్య, స్వామి, నారాయణ, ప్రవీణ్ తదితరులున్నారు.

## బిఆర్ఎస్ జెండా ఎగరవేసిన మాజీ ఎమ్మెల్యే

చిన్నగూడూరు,ఏప్రిల్27,ప్రభాతవార్త

బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలంలోని ఉగ్గంపల్లి గ్రామంలో డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ జెండా ఎగురవేశారు. అనంతరం వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే రజతోత్సవ సభకు కార్యకర్తలను ఉత్తేజరుస్తూ బయలుదేరారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి కార్యకర్తలు భారీగా తరలివేళ్లారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు రాంసింగ్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంథని వార్త

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

రామగిరి ప్రభాతవార్త:



కమాన్‌పూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2007-08 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ముందుగా ఆనాడు చదువుకున్న పాఠశాలకు వెళ్లి తరగతి గదిలో ఆనాటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం పిల్లిపల్లెలోని కేఎన్ ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సమ్మేళనానికి వేదికైంది. ఉపాధ్యాయుడు పద్మనాభంతో పాటు తోటి మిత్రుడు పెండ్యాల శ్రీనివాస్ మృతిచెందగా రెండు నిమిషాలు మౌనం పాటించారు.అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించుకొని జ్ఞాపికలు అందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అమ్మపరివార్ చేయూత

గోదావరిఖని, ప్రభాతవార్త:

గోదావరిఖని అమ్మ పరివార్ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహించే గిఫ్ట్ ఏ



స్మైల్‌లో భాగంగా దాత మీసాల సతీష్ కుమార్ సతీమణి మీసాల అశ్లేష జన్మదినాన్ని పురస్కరించుకొని సతీష్ కుమార్ సహకారంతో గోదావరిఖని కళ్యాణ్ నగర్‌కు చెందిన మామిడాల లక్ష్మి ్మ అనే ఒంటరి మహిళకు నెలకి సరిపడ కిరాణా సామాగ్రి, 25కిలోల రైస్ బ్యాగ్, పండ్లు, సుమారు 2500 రూపాయల సామాగ్రిని ఆదివారం అందజేశారు. సహకరించిన దాతలకు ధన్యవాదాలు తెలుపుతూ, ఇంకా ఎవరైనా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేసేవారు ఉంటే అమ్మపరివార్ సంస్థకి సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు.

## ఉగ్రవాదుల దాడి మరణించిన వారి ఆత్మకు శాంతి కలగాలి

### మండల సేవాదళ్ అధ్యక్షులు లక్కం బాబు

వీర్నపల్లి ప్రభాత వార్త:



జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామలో ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన పర్యాటకుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కొవ్వొత్తులతో నివాళులు అర్పిస్తున్నా కాంగ్రెస్ పార్టీ వీర్నపల్లి మండల సేవదళ్ అధ్యక్షులు లక్కం బాబు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భారత దేశం ప్రేమ సోదర భావం కలిగిన దేశమని ఇక్కడ ద్వేషం భయానికి చోటు లేదాని ఎట్టి పరిస్థితిలోనూ ఉగ్రవాదాన్ని సహించమని ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఐక్యంగా భారతీయు లంతా ఎక్కతాటిపైకి వచ్చి పోరాడలని అన్నారు

# గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అడ్వాయిజర్ గా దోమల శ్రీనివాస్

*కాటారం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త*



గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అడ్వాయిజర్ గా దోమల శ్రీనివాస్ ని నియమించి నియామకపు ఉత్తర్వులు జారీ చేసినట్లు రాష్ట్ర అధ్యక్షులు సామల శ్రీకాంత్ ఆదివారం తెలిపారు. ఈ మేరకు కాటారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర అడ్వాయిజర్ దోమల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాటారం మండల కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. మండల అధ్యక్షులు గా పప్పుల లక్ష్మి ్మనారాయణ, ఉపాధ్యక్షులుగా దుర్గం రాజేశ్వరి, ప్రధాన కార్యదర్శిగా బోడ రాజయ్య, ప్రచార కార్యదర్శిగా కోరాళ్ల రాజయ్య, కోశాధికారిగా అత్కూరి రవి, సహాయ కార్యదర్శిగా దుంపల రాజేశ్వరి తదితరులను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి ఖాజా, మండలంలోని గ్రామ పంచాయతీల సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఉద్యోగుల ఆధ్వర్యంలో కోవ్వొత్తుల ర్యాలీ

*కాటారం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త*



తెలంగాణ స్టేట్ గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అడ్వైజర్ దోమల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం కాటారం మండల కేంద్రంలో మండల అధ్యక్షులు లక్ష్మీ ్మనారాయణ, ప్రధాన కార్యదర్శి బోడ రాజయ్య, శశి కుమార్, కొండయ్య ఉపాధ్యక్షులు దుర్గం రాజేశ్వరి, కాటారం మండల కారోబార్లు మరియు సిబ్బంది జమ్ము కాశ్మీర్లోని పాల్గంలో జరిగిన సంఘటనకు ఖండిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఇంతటి దారుణానికి ఒడిగట్టిన తీవ్రవాదులను కఠినంగా శిక్షి ంచాలని వారు డిమాండ్ చేశారు.

# అరుణాచలం శివయ్యను దర్శించుకున్న ఎమ్మెల్యే దొంతి



*నర్సంపేట, ఏప్రిల్ 27, ప్రభాతవార్త*

నేడు తమిళనాడులోని ప్రముఖ పుణ్యక్షేత్రం అరుణాచలం శివయ్యను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కుటుంబ సభ్యులతో గిరి ప్రదర్శన చేసి దర్శించుకున్నారు. ప్రత్యేక పూజ కార్యక్రమంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి- శాలినిరెడ్డి, కూతురు అనన్యరెడ్డిలు పాల్గొన్నారు.

# బయ్యారం మట్టి దొంగలపై అధికారుల చర్యలు శూన్యం..?

**-దొంగలను అందలమెక్కించడమే అధికారుల లక్ష్యమా..?**

**-సాక్ష్యాలతో వార్తలు ప్రచురించినా చర్యలు ఏవి**



*బయ్యారం,ఏప్రిల్27,ప్రభాతవార్త:*

మండలంలో గత ఐదారు రోజుల నుండి సొలంవారి కుంట, ఇతర కుంటలలో, చెరువులలో మట్టిని అక్రమంగా తరలిస్తూ వేల క్యూబిక్ మీటర్ల మట్టిని గృహ వినియోగదారులకు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు ఇతర అవసరాలకు వినియోగిస్తున్న అక్రమార్కులపై అధికారులు చర్యలు తీసుకోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. మట్టి దొంగలపై అధికారులు చర్యలు తీసుకోరా లేక వీరి కనుసన్నల్లోనే ఈ తతంగం అంతా జరుగుతుందా అనే సందేహాలు కలుగుతున్నాయి. అనేక నెలలుగా మట్టి దందా జరుగుతున్నా, వేల క్యూబిక్ మీటర్ల మట్టిని తరలిస్తూ లక్షలు గడిస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్న ఘనులకు అధికారుల వద్ద అక్రమ మట్టి తవ్వకం దారులు పైరవీలు మొదలు పెట్టినట్లు మండలంలో చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి మట్టి అక్రమ రవాణా దారులపై, మట్టి దొంగలపై చర్యలు తీసుకొని ప్రజాపరిపాలన పారదర్శక తతో జరుగుతుటన్నట్లు ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. దీనిపై మైనింగ్శాఖ, మండల తహశీల్దారు విజయకు, బిజెపి పార్టీలు, ఇతర పిర్యాదులు చేసినా నేటికి పట్టించుకో కపోవడంలో ఆంతర్యం ఏంటని పలువురు పలు రకాలుగా చర్చించు కుంటున్నారు. ఇట్టి విషయంపై జిల్లా కలెక్టర్, సంబందిత మైనింగ్, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ అధికారులు స్పందించి మట్టి అక్రమ రవాణా ఎంతమేరకు జరిగిందో పరిశీలన చేసి తగు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు, నాయకులు కోరుతున్నారు.

# మేడే వేడుకలను విజయవంతం చేయాలి

*చెన్నారావుపేట, ఏప్రిల్ 27, ప్రభాతవార్త*



వచ్చే నెల 1న చేపట్టే మేడే వేడుకలను విజయవంతం చేయాలని ఏఐటియుసి రాష్ట్ర సమితి సభ్యులు గుంపెల్లి మునీశ్వర్ అన్నారు. ఈ మేరకు చెన్నారావుపేట సిపిఐ కార్యాలయం వద్ద మండల నాయకులు ఎదురబోయిన సాంబయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ముందుగా మేడేకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ముఖ్య అతిథిగా పాల్గొన్న మునీశ్వర్ మాట్లాడుతూ ఎంతో మంది కార్మికుల ప్రాణత్యాగాలకు నిదర్శనం మేడే అన్నారు. అసంఘటిత కార్మికుల హక్కుల సాధన కోసం ఉద్యమించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టాలన్నారు. కావున మేడే మేడే వేడుకల్లో ప్రతి కార్మికుడు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.రాజు, సిహెచ్ మల్లయ్య, పారగిల కుమార్, వీరస్వామి, సాంబయ్య, మహేందర్, సదయ్య, బండారి సత్యం, రాజు, సంపత్, ఉపేందర్, ఎండి.పాష తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ ప్రజావాణి

**- మణుగూరు విద్యుత్శాఖ ఏడీఈ ఉమారావు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్27 :*

నేడు మణుగూరు సబ్స్టేషన్ నందు విద్యుత్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు విద్యుత్శాఖ ఏడీఈ ఉమారావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మణుగూరు సబ్స్టేషన్ నందు ఉదయం 10 గంటల నుంచి 12గంటల వరకు విద్యుత్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, మండలంలోని విద్యుత్ వినియోగదారులందరూ తమ విద్యుత్ సమస్యలను రాతపూర్వకంగా ఇచ్చి పరిష్కరించుకోవాలని ఆయన కోరారు.

# సోమవారం జరగనున్న ప్రజావాణి రద్దు : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

*కొత్తగూడెం, ఏప్రిల్ 27 - ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన భూభారతి చట్టం అమలులో భాగంగా జిల్లా వ్యాప్తంగా భూభారతి అవగాహన సదస్సులు నిర్వహించుటలో జిల్లా యంత్రాంగం, అధికారులు నిమగ్నమై ఉన్నందున సోమవారం ప్రజావాణి రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున ప్రజలందరూ గమనించి దరఖాస్తులు ఇవ్వడానికి ఐ డి ఓ సి కార్యాలయానికి రావద్దని సూచించారు.

# రజతోత్సవంకు తరలిన గులాబీ దండు

**-పినపాక నుంచి భారీగా వరంగల్ సభకు బీఆర్ఎస్ శ్రేణులు**

**- ప్రత్యేకంగా కార్లు, బస్సుల్లో తరలి వెళ్లిన గులాబీ దండు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 27 :*

పినపాక నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఆదివారం పార్టీ ఆవిర్భావ రజతోత్సవ సభకు వరంగల్కు తరలిన్నారు. పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆధ్వర్యంలో పార్టీ నేతలు, కార్యకర్తలు ప్రత్యేక వాహనాల్లో, కార్లు, ఆర్టీసీ బస్సుల్లో తరలి వెళ్లిన్నారు. ప్రజలు అధిక సంఖ్యలో సభకు హాజరయ్యేలా పార్టీ నాయకులు పాలు పంచుకున్నారు. అన్ని మండలాల్లో నుంచి జనం సభకు వెళ్లేలా ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సులు, కార్లు ఏర్పాటు చేసుకున్నారు. మండలలాల్లో పార్టీ నేతలు, నాయకులు, కార్యకర్తలు సుమారు 15 రోజులుగా హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే రజతోత్సవ సభ విజయవంతం కోసం జన సమీకరణ కోసం శ్రమించి పార్టీ శ్రేణులను తరలించడంతో పాటు పార్టీ క్యాడర్లో రజతోత్సవ ఉత్సాహన్ని నింపారు. మణుగూరు ఏరియ నుంచి పార్టీ అనుబంధ సంఘం టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో సింగరేణి కార్మికులు పెద్ద సంఖ్యలో సభకు తరలిన్నారు. ఈ కార్యక్రమంలో ఏడు మండలాల పార్టీ అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు ఓసీలో ప్రైవేట్ యంత్రాలు పెట్టవద్దు

**-ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ వై. రాంగోపాల్**

*మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్27:*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా మణుగూరు ఓసీలో ప్రైవేట్ యంత్రాలు లోడర్,టిప్పర్లు పెట్టవద్దని ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ వై. రాంగోపాల్ అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మణుగూరు ఓపెన్కాస్టులో ప్రైవేట్ యంత్రాలు లోడర్, టిప్పర్లు, క్రషర్లుతో బొగ్గు ఉత్పత్తి, సరఫరా చేయుటకు ప్రైవేట్ కంపెనీ వారికి టెండర్లు ఆహ్వానించినట్లు తెలిసిందని, దీన్ని పూర్తిగా గుర్తింపు సంఘంగా వ్యతిరేకిస్తున్నమని అన్నారు. 2001లో ఏఐటీయూసీ యూనియన్ కంపెనీతో చేసుకున్న ఒప్పందం ప్రకారం ప్రైవేట్ యంత్రాలు పెట్టుకోవద్దని ఉందన్నారు. ఇప్పటికైన యాజమాన్యం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి నాయకులు ఎంవీ రామనర్సయ్య, మేకల ఈశ్వర్రావు, జి. పుల్లారావు, నంబూరి శ్రీనివాసరావు, గోలి గంగాధర్రావు, ఆవుల నాగరాజు, ఆదర్ల సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవిద్యాభ్యాసలో సహపంక్తి భోజనాలు

*మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్27:*

మణుగూరు మండలం సంతోష్నగర్ గ్రామంలోని శ్రీవిద్యాభ్యాస పాఠశాలలో ఆదివారం ఏలూరు జిల్లా గురవాయగూడెం గ్రామానికి చెందిన కమ్మ వెంకటరత్నారావు-విమలమ్మ దంపతుల కుమార్తె జ్ఞాపకార్థం సహపంక్తి భోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం 50కేజీల బియ్యం, నిత్యావసర సరుకులను వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సేవాసభ్యురాలు జమీలా బేగం, ఆంగోత్ మంగీలాల్, పాఠశాల నిర్వాహకులు జగన్మోహన్రెడ్డి, కిరణ్కుమార్, సుహాసినిదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



బి ఆర్ యస్ పార్టీ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా ఆదివారం జగిత్యాల జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా బి ఆర్ యస్ పార్టీ జెండా ఎగరవేసిన ఘనంగా నిర్వహిం చారు.కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ.. బి ఆర్ యస్ పార్టీ ఆవిర్భవ దినోత్సవం, రజతోత్సవ సభ సందర్భంగా బి ఆర్ యస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాలలు వేసి..పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు.యల్ రమణ మాట్లాడుతూ...తెలంగాణ జాతి పిత కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి



ప్రపంచంలోనే తెలంగాణ రాష్ట్రానికి గుర్తింపు తెచ్చారని,కవిత తెలంగాణ రాష్ట్రంలోని 33శాతం మహిళ రిజార్వేషన్లు,మహిళ చైర్మన్లు, కార్పొరేటర్లు, ఎంపీటీసీ లు, సర్పంచులతో సమావేశాలు నిర్వహించి సభ కు తరలి వెళ్తున్నరని పేర్కొన్నారు..దావ వసంత్ సురేష్ మాటా డుతూ...బి ఆర్ యస్ పార్టీ 25వసంతాలు పూర్తి చేసుకొని నేడు రజతోత్సవ సభ ఎల్కతుర్తి, వరంగల్ నందు జరగబోతున్నది.. గులాబీ జెండా ప్రజల గుండెల్లో ఉందని తెలంగాణ సంక్షేమ, అభివృద్ధి ప్రదాత కేసీఆర్ ప్రజల గుండెల్లో ఉన్నారని, రజతోత్సవ సభ కోసం ఎమ్మెల్సీ కవిత జగిత్యాల నియోజకవర్గ సమావేశము ఏర్పాటు చేసి దిశ నిర్దేశం చేశారని, ఎమ్మెల్సీ యల్ రమణ, మాజీ మంత్రి రాజేశం గౌడ్ తో సమన్వయము చేసుకుంటూ.. జిల్లా బి ఆర్ యస్ అధ్యక్షులు విద్యాసాగర్ రావు ఆధ్వర్యంలో సభకు వెళ్తున్నామని తెలిపారు... జగిత్యాల నియోజకవర్గం నుండి 5000 వేల మందికి పైగా సభకు వెళ్తున్నామని తెలియజేశారు..ఈ కార్యక్రమంలోజగిత్యాల బి ఆర్ యస్ పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్, ప్రధాన కార్యదర్శి అల్లాల ఆనంద్ రావు,మాజీ మార్కుఫెడ్ చైర్మన్ లోక బాపు రెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ హరిచరణ్ రావు,మాజీ ఏ ఎం సి చైర్మన్ శీలం ప్రియాంక ప్రవీణ్,దారిశెట్టి రాజేష్, చాంద్ పాషా, రాగుల రాజు, సందర్కరి సురేష్, ఆయిల్నేని వెంకటేశ్వర్ రావు, అనురాధ,అల్లాల దామోదర్ రావు, బక్కశెట్టి లక్షి ్మ, పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి పాటుపడినటువంటి గొప్ప వ్యక్తి కొండ్ర మల్లారెడ్డి

-రోళ్ళ వాగు గేట్లను రాబోయే ఖరీఫ్ నాటికి పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలి
-మాజీ మంత్రి వర్యులు జీవన్ రెడ్డి

సారంగాపూర్ ప్రభాత వార్త :

మల్లారెడ్డి ఒక వ్యక్తి గా కాకుండా ఒక శక్తి గా మండల చుట్టూ ప్రక్కల గ్రామాల అభివృద్ధికి



పాటుపడినటువంటి గొప్ప వ్యక్తి కొండ్ర మల్లా రెడ్డి అని మాజీ మంత్రి వర్యులు జీవన్ రెడ్డిఅన్నారు.మండల కేంద్రంలో స్వర్గీయ కొండ్ర మల్లారెడ్డి 15వ వర్ధంతి వేడుకలు ఆదివారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వర్యులు జీవన్ రెడ్డి పాల్గొని మల్లారెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మల్లారెడ్డి ఒక వ్యక్తిగా కాకుండా ఒక శక్తిగా ఈ ప్రాంత అభివృద్ధి కొరకు పాటుపడినటువంటి గొప్ప నాయకుడు అని అన్నారుఒక రాజకీయ పార్టీకి అనుబంధంగా ఉన్నప్పటికీ కూడా కేవలం రాజకీయ పార్టీకే పరిమితం కాకుండా అందరివాడిగా గుర్తింపు పొందినటువంటి నాయకుడు మల్లారెడ్డి అని అన్నారుప్రజా జీవితంలో వారికున్న అనుభవం ప్రధానంగా గ్రామీణ ప్రాంతంలో ఉన్నటువంటి సమస్యలు రైతాంగం కానీ రైతు కూలీలు కానీ ఈ ప్రాంతం అటవీ ప్రాంతం అడవి పై ఆధార పడే అటువంటి గిరిజన బిడ్డలకు ఇప్పుడు ఏ సమస్య వచ్చినా అండగా నిలబడేవారు అని అన్నారు స్థానిక సంస్థల బలోపేతం కొరకు సహకార రంగం సంస్థ బలోపేతం కొరకు ఈ రెండు రంగాలలో వారికి ఉన్నటువంటి విశేష అనుభవం ఉమ్మడి జిల్లాలోనే గ్రంథాలయ చేర్మెన్ గా సేవలు అందించారు అని అన్నారుకేవలం సారంగపూర్ మండలం లోని కాకుండా నియోజకవర్గంలో ఏ అభివృద్ధి కార్యక్రమాలు అయిన వారి సలహాలు



సూచనలు ఉండేవి అని అన్నారు కలమడుగు వంతెన నిర్మాణం కానీ ఏ కార్యక్రమం అయిన వారి సూచనలు ఉండేవి అని అన్నారురోళ్ల వాగు గేట్లు బిగించడం రాబోయే ఖరీఫ్ లోపు సమస్య పరిష్కరించే దిశగా కృషి చేస్తా ....బీర్పూర్ రాజుల చెరువు రోళ్ల వాగు .25 టీఎంసీ తో ఉన్న ప్రాజెక్టు రోళ్ల వాగు అదునికరణ అని 1 టీఎంసీ రూపొందించాలని 60 కోట్ల ప్రాజెక్టుని 150 కోట్లకు తీసుకెళ్లారు రోళ్ల వాగు ప్రాజెక్టుని మరో కాళేశ్వరం ప్రాజెక్టుగా మార్చారు అని అన్నారునిర్మాణం ఇంతవరకు పూర్తి కాలేదు గేట్ల బిగింపు అనేది అటవీ శాఖ నీటిపారుదల శాఖ మధ్య సమన్వయం లోపంతో .25 టీఎంసీ నుండి 1 టీఎంసీకి నీటి నిలువ సామర్ధం పెరుగుతదో ఆ ముంపుకు గురి అయినటువంటి అటవీ ప్రాంతానికి ప్రత్యామ్నాయ రెవెన్యూ ల్యాండ్ అప్పగించడం కీలక అంశం దానికి అనుగుణంగా గత ప్రభుత్వం నిరక్ష ్యం గత ప్రభుత్వం నిరక్ష ్యం చేయడంతో దానిపై దృష్టి కేంద్రీకరించకపోవడంతోని ఆ ప్రత్యామ్నాయ ల్యాండ్ కేటాయింపు పట్ల నిర్ణయం జాప్యం అయిందన్నారునూతన ప్రభుత్వం భూమి కేటాయింపు సంబంధించి పెగడపల్లి మండలం కానీ గొల్లపల్లి మండలం కానీ ల్యాండ్ గుర్తింపు చేయడం జరిగింది ప్రభుత్వానికి నివేదించారు ప్రభుత్వం నిర్ణయం వెలువడింది ఆ నిర్ణయం వెళువడడంతో 1 టీఎంసీ నీటి సామర్థ్యాన్ని నిలుపాలి దానికి తోడు .25 టీఎంసీ నీటి నిలువకు కావలసినటువంటి సామర్థ్యానికి ఏ విధమైన ఆటంకం లేదన్నారుఅదనపు ముంపు అనేది 1 టిఎంసి వచ్చినప్పుడు అది కూడా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది కాబట్టి అది కూడా సమస్య కాదు అది కూడా జరిగిపోతుం దన్నారుఈలోపు గేట్లు అమర్చడానికి అటవీ శాఖ కూడా ఎలాంటి అభ్యంతరం లేదు జిల్లా కలెక్టర్ సంబంధిత మంత్రి ఆదేశాలు ఇచ్చారు కానీ ఇంతవరకు సమస్య పరిష్కారము కాలేదన్నారు. సమన్వయ లోపంతోనే ఆలస్యం అవుతుంది ఈ అంశానికి సంబంధించి నీటి పారుదల శాఖ మంత్రి , సంబంధిత శాఖ మంత్రివర్యులు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాను మళ్లీ కలిసి ఈ గేట్లను రాబోయే ఖరీఫ్ నాటికి సమస్య పరిష్కారం అయ్యే విధంగా తగు చర్యలు చేపట్టే విధంగా కృషి చేస్తానని అన్నారుఈ కార్యక్రమంలో సారంగపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాంచంద్ర రెడ్డి మాజీ ఎంపీపీ రమేష్, మాజీ జడ్పీటీసీ సరళ, కొల్వాయి సింగిల్ విండో చేర్మెన్ నవీన్ రావు, మాజీ సర్పంచ్ రాజేందర్, మాజీ ఎంపీటీసీ లక్ష ్మణ్ ,మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు మహంకాళి రాజన్న బీర్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుభాష్ యాదవ్,ఆకుల రాజిరెడ్డి, ఇబ్రహీం,కొక్కు గంగన్న,ప్రసాద్ గౌడ్, బొడుగం తిరుపతి రెడ్డి, ఆసాది హరీష్,ఆసాధి రాజన్న, బేర మహేష్,చేకుట శేఖర్,ఏరుకొండ రాజన్న, బాస మల్లన్న వివిధ హోదాలో ఉన్న నాయకులు కొన్డ్ర మల్లారెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నేడు ప్రజా వాణి రద్దు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల కలెక్టరేట్లో సోమవారం నాడు ఈనెల 28న నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ బీ. సత్య ప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు వినతులు ఇవ్వడానికి కలెక్టరేట్కు రావొద్దని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఆదేశముల ప్రకారం భూ భారతి అవగాహనా సదస్సులు జగిత్యాల జిల్లాలోని అన్ని మండల ములో నిర్వహిస్తున్నందున అధికారులు భూ భారతి అవగాహన సదస్సులలో ఉన్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు

# అకాల వర్షంతో రైతన్నల్లో ఆందోళనలు

ప్రభాతవార్త-ఎలిగేడు:



ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు కోతలకు వచ్చే సమయంలో గాలి దుమారంతో అకాల వర్షం రావడంతో రైతన్నల్లో ఆందోళన మొదలైంది వరి కోతలు ఒకేసారి రావడంతో వరి కోత మిషన్లు దొరకడం లేదని రైతులు వాపోతున్నారు పంట చేతికి వచ్చే సమయంలో వాతావరణం మార్పు చెంది వర్షాలు రావడం వల్ల వరి పంట చేతికి వస్తదో రాదో అని రైతులు కంటిమీద కునుకు లేకుండా గడుపుతున్నారు శనివారం అర్ధరాత్రి గాలి దుమారంతో వర్షం రావడంతో కల్లాల్లో పూసిన వరి ధాన్యం అక్కడక్కడ తడిసిపోయిందని రైతులు తెలిపారు గాలి దుమారానికి కాయగూరల తోటలు కిందపడి నష్టం జరిగిందన్నారు గాలి దుమారానికి మామిడికాయలు కిందపడి తీవ్ర నష్టం జరిగిందని మామిడి రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు

# ఆంజనేయ స్వామిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్, ఎస్పీ

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం భీముని మల్లారెడ్డిపేట గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవస్థానాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితె ఆదివారం దర్శించుకున్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజల అనంతరం ఆలయ అర్చకులు వారిని శాలువాతో ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా ఆలయ చరిత్రను కలెక్టర్, ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. ఆలయ విశిష్టత, ప్రత్యేకత గురించి స్థానికులు కలెక్టర్ ఎస్పీ లకు వివరించారు. ఆలయ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, గ్రామంలో ధాన్యం కొనుగోళ్ళకు సంబంధించి పలు అంశాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో తహశీల్దార్ మారుతి రెడ్డి, సీఐ శ్రీనివాస్, ఎస్సై ప్రేమానందం తదితరులు పాల్గొన్నారు.

# మన్‌కిబాత్ వీక్షించిన బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ప్రధాని నరేంద్ర మోడీ మన్ కి బాత్ ౖలెవ్‌ను ఆదివారం లక్షీ ్మనగర్ మండలం 224వ బూత్ పరిధిలో బిజెపి నాయకుడు దండు పవన్ సాయి నివాసంలో బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి పార్టీ నాయకులతో కలిసి వీక్షి ంచారు. అనంతరం మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ప్రజల సమస్యలపై చూపిస్తున్న ఆసక్తి, దేశాభివృద్ధికి చేస్తున్న కృషి ప్రతి భారతీయుడికి గర్వకారణమని అన్నారు. పార్టీ కార్యకర్తలు ప్రతి ఒక్కరు ప్రధాని మోడీ సందేశాన్ని ఇంటింటికి చేర్చాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లక్షీ ్మ నగర్ మండల అధ్యక్షులు కోడూరి రమేష్, గజ్జెల భాస్కర్, మాదర బోయిన రాకేష్, కర్ణాకర్, పవన్, సంతోష్, బుంగ మహేష్, లక్షీ ్మ తదితరులున్నారు.

